
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక





వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న టిఫిన్ మరియు మినిమీల్స్ హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కల్గిన వంట వారు కావలెను. కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.

Contact : 9966665060




సంపుటి : 1 సంచిక : 292 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 6 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 292 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 6 September 2024 PAGES : 8 PRICE : 5/-


## సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

- ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బెయిల్‌తోపాటు తనను అరెస్ట్ చేయడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు
- విచారించిన సుప్రీంకోర్టు.. తన తీర్పును సెప్టెంబర్ 10వ తేదీకి వాయిదా



## పదేండ్లలో 32 రెట్లు పెరిగిన సౌరశక్తి సామర్థ్యం

- గత పదేండ్లలో దేశం గ్రీన్ ఎనర్జీలో ఎంతో పురోగతి సాధించింది
- ఈ వేగం, విస్తృతితో భారత్ 2030 నాటికి 500 గిగావాట్ల నాన్ ఫాసిల్ సామర్థ్యాన్ని సాధిస్తుంది
- ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సంస్కృతులు సూర్యుడిని వారి వారి పద్ధతుల్లో గౌరవిస్తాయి
- పునరుత్పాదన ఇంధనలో ప్యారిస్ ఆశయాలను సాధించిన తొలి జీ20 దేశం భారత్



## బుడమేరుపై చంద్రబాబు తప్పుడు ప్రచారం



- చంద్రబాబు అసమర్థత వల్లే వరదలు సంభవించాయి
- పవన్ మరో ముఖ్యమంత్రిలా వ్యవహరించాలని చూస్తున్నారు: అంబటి రాంబాబు
- విజయవాడ వరదల నేపథ్యంలో కూటమి వర్సెస్ వైసీపీ
- బుడమేరు పరీవాహక ప్రాంతాన్ని ఆక్రమించారన్న పవన్
- చంద్రబాబు నివాసం కూడా బఫర్ జోన్ లోనే ఉందన్న అంబటి రాంబాబు

## వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్

- నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి
- కేసు నమోదు చేసిన మంగళగిరి పోలీసులు
- ఇప్పటికే వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ అరెస్ట్
- నందిగం సురేశ్ కు రెండు వారాల రిమాండ్
- లేళ్ల అప్పిరెడ్డిని కూడా కోర్టులో హాజరుపర్చనున్న పోలీసులు
- దేవినేని అవినాశ్, తలశిల రఘురామ్ కోసం తీవ్రస్థాయిలో గాలింపు





## సీఎం చంద్రబాబుకు తప్పిన పెను ప్రమాదం

### ఊపిరిపీల్చుకున్న అధికారులు

**విజయవాడ**

వరద సహాయక చర్యలను పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి పెను ముప్పు తప్పింది. జస్ట్ మూడు అడుగుల దూరంలో ట్రైన్ ఆగిపోవడంతో ప్రమాదం తప్పినట్లయ్యింది. అసలేం జరిగింది? పూర్తి - మిగతా3లో

# రాష్ట్రానికి కేంద్రం అండగా

- బుడమేరు గండ్లు పూడ్చేందుకు ఆర్మీని పిలుస్తున్నాం: కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- విజయవాడ వచ్చిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- వరద ప్రభావాన్ని పరిశీలించేందుకు ఏరియల్ సర్వే
- గత ప్రభుత్వ హయాంలో బుడమేరు వద్ద ఆక్రమణలు పెరిగాయని వెల్లడి
- ప్రజల ప్రాణాలు కాపాడేందుకు చంద్రబాబు ఎంతో శ్రమించారని కితాబు

**విజయవాడ**

విజయవాడ వచ్చిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే అనంతరం... ఏపీ సీఎం చంద్రబాబుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, బుడమేరు గండ్లు పూడ్చేందుకు ఆర్మీని పిలుస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బుడమేరు వద్ద ఆక్రమణలు పెరిగాయని పేర్కొన్నారు. ఏపీ వరదల గురించి ప్రధాని మోదీకి వివరిస్తానని, త్వరగా కేంద్ర ప్రభుత్వ సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర కమిటీ ఇచ్చే నివేదికను పరిశీలించాక కేంద్రం ఆర్థికసాయం ప్రకటిస్తుందని శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. ఇటువంటి కష్ట సమయంలో రాష్ట్రానికి కేంద్రం తప్పకుండా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. విజయవాడ ప్రజలు ఐదు రోజుల పాటు వరద నీటిలోనే - మిగతా3లో



## పింఛన్ల పంపిణీలో కీలక మార్పు దిశగా ఏపీ సర్కార్ అడుగులు

- సామాజిక పింఛన్ల పంపిణీలో అవకతవకలకు ఆస్కారం లేకుండా సరికొత్త పద్ధతి
- అత్యాధునిక ఎల్ ఆర్‌డీ (రిజిస్టర్డ్) ఫింగర్‌ప్రింట్ స్కానర్ల కొనుగోలు
- దీనికోసం గ్రామ, వార్డు సచివాలయ శాఖకు రూ. 53కోట్ల కేటాయింపు
- అక్టోబర్ నుంచి 1.34లక్షల కొత్త స్కానర్లతో పింఛన్ల పంపిణీ



## వైఎస్ఆర్ జిల్లాలో మిస్టరీగా భారీ గుంతలు

- వైఎస్ఆర్ జిల్లా దువ్వూరు మండలం చింతకుంట గ్రామంలో మిస్టరీ ఘటన
- రైతు మానుకొండు శివకి చెందిన పొలంలో ఏర్పడిన సుమారు 6 అడుగుల లోతు గుంత
- 2019లోనూ ఇలాగే జరిగిందన్న రైతు శివ




## మళ్లీ పొంగిన బుడమేరు

- రాకపోకలకు అంతరాయం
- బుడమేరుకు పెరుగుతున్న వరద.. విజయవాడ వీధుల్లోకి నీళ్లు
- గురువారం తెల్లవారుజామున భారీ వర్షం
- బెజవాడకు మరోసారి వరద ముప్పు
- ఇళ్లు ఖాళీ చేసి వెళుతున్న జనం

## మీ మాటలతో మరింత ఉత్తేజాన్ని కలిగించారు

- చంద్రబాబుకు థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్
- వరద బాధితుల పట్ల పవన్ దాతృత్వాన్ని మెచ్చుకున్న సీఎం చంద్రబాబు
- మీ పాలనా దక్షత స్ఫూర్తిదాయకం అంటూ బదులిచ్చిన పవన్ కల్యాణ్
- ప్రజలను ఆదుకోవడం వ్యక్తిగతంగా నా కనీస బాధ్యత అంటూ ట్వీట్



**విజయవాడ**

వరద బాధితుల పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దాతృత్వాన్ని సీఎం చంద్రబాబు కొనియాడిన సంగతి తెలిసిందే. పవన్ కల్యాణ్ భారీ మొత్తంలో విరాళం ఇవ్వడాన్ని చంద్రబాబు అభినందించారు. దీనిపై పవన్ స్పందించారు. మీ మాటలతో మరింత ఉత్తేజాన్ని కలిగించారు అంటూ సీఎం చంద్రబాబుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "అధికార సంక్షోభం, వ్యవస్థల నిర్వీర్యం, వనరుల దోపిడీ అనేవి గత - మిగతా3లో




## సత్యవేడు ఎమ్మెల్యే సస్పెండ్

- సత్యవేడు ఎమ్మెల్యేతో ఏకాంతంగా ఉన్న దృశ్యాలు బయట పెట్టిన మహిళ
- తనను వేధించి లోబర్చుకున్నారని ఆరోపణ
- ఎమ్మెల్యే తీరును తీవ్రంగా పరిగణించిన హైకమాండ్.. సస్పెండ్ చేస్తూ నిర్ణయం
- సొంత పార్టీ చెందిన మహిళా కార్యకర్తల్ని లైంగికంగా వేధించడాన్ని సీరియస్‌గా తీసుకున్న తెలుగుదేశంపార్టీ హైకమాండ్

# సత్యవేడు ఎమ్మెల్యే సస్పెండ్

**విజయవాడ :** లైంగిక వేధింపుల వివాదంలో ఇరుక్కున్న సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకన్నారు. హైదరాబాద్‌లో మీడియా సమావేశం పెట్టిన ఓ మహిళ.. సత్యవేడు ఎమ్మెల్యేతో ఏకాంతంగా ఉన్న దృశ్యాలు బయట పెట్టారు. తనను వేధించి లోబర్చుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే తీరును తీవ్రంగా పరిగణించిన హైకమాండ్.. సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది.లైంగిక వేదింపులు చేసిన మహిళ కూడా టీడీపీకి చెందిన కార్యకర్తనేని చెబుతున్నారు. సొంత పార్టీ చెందిన మహిళా కార్యకర్తల్ని లైంగికంగా వేధించడాన్ని తెలుగుదేశంపార్టీ హైకమాండ్ సీరియస్ గా తీసుకుంది. ముందు పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని విషయం తెలిసిన వెంటనే టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆదేశించారు. వివరణ అయినా .. సస్పెండ్ చేసిన తర్వాతనే తీసుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు వెంటనే పల్లా శ్రీనివాసరావు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలను కోనేటి ఆదిమూలం ఖండిస్తున్నారు. మహిళ హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ పెట్టిన వెంటనే.. కొన్ని మీడియా సంస్థలలు? ఆయనను సంప్రదించాయి. తెలుగుదేశం పార్టీ నేతలే తనపై కుట్ర చేశారని ఆయన ఆరోపించారు. నిజానికి ఆయన తెలుగుదేశం పార్టీ తరుపనే గెలిచినా.. గత ఎన్నికల ముందు వరకూ వైసీపీలో ఉన్నారు. టిక్కెట్ రాకపోవడంతో టీడీపీలో చేరారు. టీడీపీ ఆయనకు టిక్కెట్ ఇచ్చింది. మూడు వేల ఓట్ల స్వల్ప తేడాతో ఆయన రెండో సారి విజయం సాధించారు. అంతకు ముందు రెండు సార్లు వైసీపీ తరపున పోటీ చేశారు. 2019లో వైసీపీ తరపున గెలిచారు. ఆయన టీడీపీలో చేరడం.. సత్యవేడు స్థానిక టీడీపీ నేతలకు ఇష్టం లేకపోయింది. ఆయనకు వ్యతిరేకంగా పని చేశారన్న ప్రచారం ఉంది. ఇప్పుడు వాళ్లే తనపై కుట్ర చేశారని అంటున్నారు. అంటే టీడీపీ నేతల మధ్య ఆధిపత్య పోరాటంతోనే ఈ వివాదం బయటకు వచ్చిందని తెలుస్తోంది. పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లుగా తెలియడంతో కోనేటి ఆదిమూలం ఆజ్ఞాతంలోకి వెళ్లారు. ఫోన్ స్విచ్ఛాఫ్ చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన మహిళ.. కుటుంబాన్ని చంపేస్తానని బెదిరించి లొంగ దీసుకున్నారని ఆరోపించారు. పెన్ కెమెరా పెట్టుకుని రికార్డు చేశానని చెప్పారు. కొన్ని ప్రైవేటు వీడియోలు కూడా రిలీజ్ చేశారు. అందలో కోనేటి ఆదిమూలం శృంగారం దృశ్యాలు స్పష్టంగా ఉన్నాయి. ఈ వ్యవహారంలో అసలేం జరిగిందో మొత్తం బయటకు రావాల్సి ఉంది.




**నా భర్త చాలా మంచోడు**

సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పై వచ్చిన లైంగిక ఆరోపణలను ఆయన కుటుంబ సభ్యులు తప్పుబట్టారు. గురువారం ఆదిమూలం భార్య గోవిందమ్మ మాట్లాడుతూ.. 'నా భర్త అలాంటివాడు కాదు. రాజకీయంగా ఎదుర్కోలేక కుట్రపూరితంగానే ఇలాంటి అబండాలు వేస్తున్నారు. నా భర్త నలుగురు పిల్లలు తండ్రి. ఈ వయస్సులో ఇలాంటి పనులు ఎలా చేస్తారు? బాధ్యత గల ఒక తండ్రిగా బిడ్డలను పెంచి పెళ్ళిళ్ళు చేసారు. ఏ ఒక్కరి దగ్గర ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోరని నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ తెలుసు. ఆయన అందరికీ సహాయపడ్డారు. నలుగురికీ మంచి చేసే తత్వం ఉన్న వ్యక్తి నా భర్త ఆదిమూలం. అతని ఎదుగుదలను ఓర్వలేక కుట్రపూరితంగా అతని రాజకీయ భవిష్యత్తును దెబ్బతీయాలని కొందరు టీడీపీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా నా భర్త కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు'ఇంకా ఆమె ఈ విధంగా మాట్లాడారు.. 'రెండవ సారి ఎమ్మెల్యేగా గెలవడంతో జీర్ణించుకోలేని కొందరు ఇలాంటి విష ప్రచారం చేస్తున్నారు. అందుకే తెరవెనుక కుట్రలు చేస్తున్నారు. ప్రస్తుతం నా భర్త ఆరోగ్య పరిస్థితి సరిగాలేదు. నిన్న రాత్రి చికిత్స కోసం చెన్నైకి వెళ్లారు. అక్కడ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆ వీడియోలన్నీ ఫేక్. నకిలీ వీడియోలు. నామినేటెడ్ పదవులు కోసమే ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారు. ఓటు వేయని వారు కూడా పదవుల కోసం ఇలాంటి పనులు చేస్తున్నారని.. ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదిమూలం కొడుకు సుమన్, భార్య గోవిందమ్మ, కూతుళ్లు, అల్లుడు జాన్ కెనడీ మాట్లాడారు.

## సీఎం చంద్రబాబుకు తప్పిన పెను ప్రమాదం..



-**మొదటిపేజీ తరువాయి**

వివరాలు తెలుసుకుందాం. భారీ వర్షాల కారణంగా పొంగిన వరదలు ఇంకా విజయవాడను వీడలేదు. పలు ప్రాంతాల్లో ఇప్పటికీ బుడమేరు వరద ప్రవహిస్తోంది. దీంతో ఇప్పటికీ సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం ఈ సహాయక కార్యక్రమాలను పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగానే సీఎం చంద్రబాబు మధురా నగర్ రైల్వే ట్రాక్‌పై నడుచుకుంటూ వెళ్తున్నారు. అదే సమయంలో ట్రాక్‌పై నుంచి ట్రైన్ వస్తోంది. ఇది గమనించిన భద్రతా సిబ్బంది.. ట్రైన్ వస్తోందని, అక్కడి నుంచి వెళ్దామని చెప్పారు. మరోవైపు విషయాన్ని గమనించిన చంద్రదండు కార్యకర్తలు.. లైన్‌మెన్‌ను అలర్ట్ చేశారు. అతను ట్రైన్‌కు ఎర్రజెండా ఊపడంతో ట్రైన్ స్లో అయ్యింది. చంద్రబాబు భద్రతా సిబ్బంది ఆయన చుట్టూ సరౌండ్ అయ్యారు. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుబాబు కూడా చంద్రబాబు వెన్నంటి ఉన్నారు. ట్రైన్ సరిగ్గా మూడు అడుగుల దూరంలో ఆగిపోయింది. దీంతో భద్రతా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

## రాష్ట్రానికి కేంద్రం అండగా

-**మొదటిపేజీ తరువాయి**

ఉండిపోయారని, ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో శ్రమించారని కేంద్రమంత్రి కొనియాడారు. దగ్గరుండి మరీ సహాయక చర్యలు పర్యవేక్షించారని కితాబిచ్చారు. వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో సహాయక చర్యలు చక్కగా నిర్వర్తించారని అభినందించారు. డ్రోన్ల ద్వారా ఆహారం, తాగునీరు అందించారని... పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని ప్రశంసించారు. అంతకుముందు, వరద ముంపునకు గురైన ప్రాంతాలను ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా కేంద్రమంత్రికి సీఎం చంద్రబాబు స్వయంగా వివరించారు.

**విజయవాడ వరద ప్రాంతాల్లో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఏరియల్ సర్వే**

ప్రధాని నరేంద్ర మోదీ సూచనల మేరకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేడు విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం, హెలికాప్టర్ లో ఏరియల్ సర్వే చేశారు. నారా లోకేశ్ తో కలిసి శివరాజ్ సింగ్ చౌహాన్ బుడమేరు క్యాచ్ మెంట్ ఏరియాలను, వరద ముంపు ప్రాంతాలైన జక్కంపూడి పాల ఫ్యాక్టరీ, కండ్రిక, సింగ్ నగర్ లను హెలికాప్టర్ నుంచి పరిశీలించారు. ఈ సందర్భంగా... వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని నారా లోకేశ్ కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు వివరించారు.

# బుడమేరుపై చంద్రబాబు తప్పుడు ప్రచారం



వైసీపీ నేత అంబటి రాంబాబు ఇవాళ మీడియా సమావేశం నిర్వహించి కూటమి ప్రభుత్వ పెద్దలపై విమర్శనాస్త్రాలు సంధించారు. ముఖ్యంగా, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను టార్గెట్ చేశారు. బుడమేరు పరీవాహక ప్రాంతాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారంటూ పవన్ చేసిన వ్యాఖ్యలపై అంబటి స్పందించారు. పవన్ కల్యాణ్ మరో ముఖ్యమంత్రిలా వ్యవహరించాలని చూస్తున్నారని విమర్శించారు. బుడమేరు మొత్తం ఆక్రమించారని పవన్ అంటున్నారని, కానీ పవన్ ముందు చంద్రబాబు నివాసంపై నిర్ణయం తీసుకోవాలని అంబటి రాంబాబు పేర్కొన్నారు. చంద్రబాబు నివాసం బఫర్ జోన్ లో ఉందని, చంద్రబాబును కరకట్ట నివాసం నుంచి ఖాళీ చేసి పంపించాలని పవన్ కు సవాల్ విసిరారు. బఫర్ జోన్ లో ఉన్న చంద్రబాబు నివాసాన్ని కూల్చివేసి శభాష్ అనిపించుకోవాలని వ్యాఖ్యానించారు. చంద్రబాబు అసమర్థత వల్లే వరదలు సంభవించాయని దుయ్యబట్టారు. వర్షాలు, వరదలపై ముందస్తు సమాచారం ఉన్నాగాని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్ల విపత్తు ఎదురైందని అన్నారు. వైఎస్ జగన్ వల్లే వరదలు వచ్చినట్లు చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు.

వైసీపీ అధికారం వచ్చిన తరువాత బుడమేరు బఫర్‌జోన్‌లో ఉన్న కట్టడాలను తొలగించామని వెల్లడించారు. ఈ విషయంలో టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 2005లో బుడమేరకు వరద రాగా అప్పటి ప్రభుత్వం వాటర్ డైవర్షన్ కోసం రూ. 241 కోట్లు విడుదల చేశారని గుర్తు చేశారు. బఫర్‌జోన్‌లో నివాసముంటున్న చంద్రబాబు ఇంటిని కూల్చివేసి శభాష్ అనిపించుకోవాలని పవన్‌కల్యాణ్‌కు సూచించారు.

చంద్రబాబు అసమర్థత వల్లే వరదలు వచ్చాయని, కానీ జగన్ వల్లే వరదలు వచ్చాయన్నట్టుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వరదలు వచ్చిన వెంటనే పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించలేదో చెప్పాలని అంబటి రాంబాబు నిలదీశారు. చంద్రబాబు నివాసం నీట మునగడంతో పవన్ కు వరదలు గుర్తొచ్చాయని, జగన్ విజయవాడ వచ్చాక గానీ పవన్ లో చలనం రాలేదని ఎద్దేవా చేశారు.

# మళ్లీ పొంగిన బుడమేరు




**విజయవాడ:** బెజవాడను ముంచెత్తిన వరదలు కాస్త తగ్గుముఖం పడుతుండగానే గురువారం మరోసారి భారీ వర్షం కురిసింది. దీంతో బుడమేరుకు వరద తాకిడి పెరుగుతోంది. విజయవాడ వీధుల్లోకి మరోసారి నీళ్లు చేరుతున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాల్లోని జనం ఇళ్లు ఖాళీ చేసి వెళుతున్నారు. బుడమేరు వాగుకు పలుచోట్ల గండ్లు పడడంతో విజయవాడలోని పలు కాలనీలు నీట మునిగాయి. ఇటీవలి వర్షాలకు ఇప్పటికే బెజవాడను వరద ముంచెత్తింది. క్రమంగా కాలనీల్లో చేరిన నీరు తగ్గుతోంది.

విజయవాడను అతలాకుతలం చేసిన బుడమేరు కాలువ మళ్లీ ఉధృతంగా పొంగి ప్రవహిస్తోంది. దీంతో రాకపోకతలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ఆరుగొలను గ్రామం దగ్గర వాహనాలు నిలిచిపోయాయి. హనుమాన్ జంక్షన్ నుంచి గుడివాడ వేళ్లే వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. ఆరుగొలను గ్రామాన్ని బుడమేరు వరద చుట్టుముట్టింది. అయితే అంతకుముందు అధికారులు యుద్ధ ప్రాతిపదికన బుడమేరు గండ్లు పూడ్చటానికి చర్యలు చేపట్టారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఈరోజు తెల్లవారుజాము దగ్గర నుంచి ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు.

మళ్లీ బుడమేరకు భారీగా వరద వచ్చే అవకాశం ఉందని తెలియడంతో గండ్లను శరవేగంగా పూడ్చటానికి ప్రయత్నిస్తున్నారు. బుడమేరుకు పై నుంచి వరద ఎక్కువగా వస్తుండటంతో గండ్లను పూడ్చలేకపోతున్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు ఎప్పటికప్పుడు బుడమేరు గండ్లు పూడిక పనులను సమీక్షిస్తున్నారు. మరోవైపు బుడమేరు ముంచెత్తడంతో. 5 నుంచి 8 అడుగుల వరద నీటిలో మునిగిన అజిత్ సింగ్‌నగర్, పాయకాపురం తదితర ప్రాంతాల్లో వరదను తొలగించే పనులు వేగంగా జరుగుతుండటంతో 80 శాతం ముంపు నుంచి కాలనీలు బయటపడ్డాయి.

వరద నీరు తగ్గిన ప్రాంతాల్లో అధికారులు ఎక్కడికక్కడ విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరిస్తున్నారు. అలాగే వరద ముంపు ప్రాంతాల్లో పారిశుధ్యంపై మంత్రులు, అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులు చేస్తున్నారు. అయితే ఇళ్లలో బురద మేట వేయడంతో దాన్ని శుభ్రం చేసుకునేందుకు తీవ్ర ఇక్కట్లు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితిని గమనించిన అధికారులు ఏకంగా ఫైర్ ఇంజన్లను రంగంలోకి దించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 48 ఫైర్ ఇంజన్లను తెప్పించారు.వాటిద్వారా వీధుల్లో, ఇళ్లలోకి చేరిన బురద, మురుగును తొలగించే పనులను శరవేగంగా చేపడుతున్నారు.

## వైఎస్ఆర్ జిల్లాలో మిస్టరీగా భారీ గుంతలు




ఏపీలోని వైఎస్ఆర్ కడప జిల్లాలో ఉన్నట్టుండి భూమి కుంగిపోవడం మిస్టరీగా మారింది. జిల్లా పరిధిలోని దువ్వూరు మండలం చింతకుంట గ్రామంలో రైతు మానుకొండు శివకి చెందిన వ్యవసాయ భూమిలో బుధవారం నాడు సుమారు 6 అడుగుల లోతు కుంగిపోయింది. పైనుంచి చూస్తుంటే అచ్చం పెద్ద బావిలా కనిపిస్తోందని రైతు వాపోతున్నారు. అసలేమైందో కూడా తెలియడం లేదని, ఉన్నట్టుండి వ్యవసాయ భూమి ఇలా భారీ గుంతలుగా మారడం ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. 2019లోనూ ఇలాగే జరిగిందని శివ చెప్పారు. ఇదే భూమి అప్పట్లో కూడా ఇలాగే కుంగిందని తెలిపారు. దాంతో దాన్ని పూడ్చేందుకు రూ.50 వేలు ఖర్చు చేయాల్సి వచ్చిందని వాపోయారు. అసలు ఇలా భూమి ఉన్నట్టుండి ఎందుకు కుంగిపోతుందో వ్యవసాయ అధికారులు ఒకసారి వచ్చి పరిశీలిస్తే బాగుంటుందని రైతు కోరుతున్నారు. ప్రస్తుతానికి అక్కడ ఎలాంటి పంట వేయలేదు. దాంతో భూమిలో పంటసాగు లేకపోవడం, పొలంలో ఎవరూ లేని సమయంలో భూమి కుంగడంతో పెద్ద ప్రమాదం తప్పిందని రైతు శివ చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా అధికారులు తన గోడును వినిపించుకోవాలని కోరారు. ఇక రైతు శివ పొలంలో ఒక్కసారిగా ఇలా భూమి కుంగిపోయి భారీ గుంత ఏర్పడడంతో దాన్ని చూడ్డానికి చుట్టుపక్కల ప్రజలు భారీగా తరలి వస్తున్నారు.

## పింఛన్ల పంపిణీలో కీలక మార్పు దిశగా ఏపీ సర్కార్ అడుగులు



పింఛన్ల పంపిణీలో కీలక మార్పు దిశగా ఏపీలోని కూటమి సర్కార్ అడుగులేస్తోంది. ఈ మేరకు తాజాగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా సామాజిక పింఛన్ల పంపిణీలో జరుగుతున్న అవకతవకలకు ఆస్కారం లేకుండా సరికొత్త పద్ధతితో ముందుకు వస్తోంది. దీనిలో భాగంగా ప్రభుత్వం అత్యాధునిక ఎల్ ఆర్‌డీ (రిజిస్టర్డ్) ఫింగర్‌ప్రింట్ స్కానర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీనికోసం రూ. 53కోట్లను గ్రామ, వార్డు సచివాలయ శాఖకు కేటాయించింది. దీంతో ఏపీ సర్వీసెస్ టెక్నాలజీ ద్వారా డివైజ్‌ల కొనుగోలుకు రాష్ట్ర సచివాలయాల శాఖ టెండర్లు ఆహ్వానించింది. అక్టోబర్ నుంచి 1.34లక్షల కొత్త స్కానర్లతో పింఛన్ల పంపిణీ జరగనుంది. ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఎల్‌ఓ ఆర్‌డీ స్కానర్లలో సెక్యూరిటీ పరంగా లోపాలు ఉన్నట్లు తెలుస్తోంది. దాంతో నకిలీ వేలి ముద్రలను ఉపయోగించి పింఛన్లు స్వాహా చేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకే కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇక పింఛన్ల బదిలీ కోసం ప్రభుత్వం సంబంధిత వెబ్‌సైట్‌లో ప్రత్యేక ఆప్షన్‌ను తీసుకొచ్చింది. రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పింఛన్ బదిలీ కోసం దఖాస్తుదారులు గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లాల్సి ఉంటుంది. అక్కడ పింఛన్ ఐడీ, ఏ ప్రాంతానికి బదిలీ చేయాలనుకుంటున్నారో ఆ జిల్లా, మండలం, సచివాలయం వివరాలు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ ఇవ్వాలి. ఇలా చేయడం ద్వారా స్వగ్రామాలకు రాలేనివారు తాము ఉంటున్న ప్రాంతాల్లోనే పింఛన్ తీసుకునే వెసులుబాటు ఉంటుంది.

## మీ మాటలతో మరింత ఉత్తేజాన్ని కలిగించారు

-**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మరోవైపు ప్రకృతి వైపరీత్యం వచ్చి పడింది. వీటి నడుమ మీ పాలనా దక్షత, విధి నిర్వహణలో మీరు (చంద్రబాబు) కష్టపడే విధానం స్ఫూర్తిదాయకం, అభినందనీయం. ఇటువంటి కష్ట సమయంలో మన ప్రజలను ఆదుకోవడం మన ప్రభుత్వంతో పాటు వ్యక్తిగత స్థాయిలో నా కనీస బాధ్యతగా భావిస్తున్నాను. సహాయ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్ శాఖ యుద్ధప్రాతిదికన పాల్గొంటున్నాయి. త్వరలోనే మనం ఈ సంక్షోభం నుంచి బయటపడతామని ఆశిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. వరద బాధిత ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన తాలూకు ఫొటోలను కూడా పవన్ పంచుకున్నారు.

**సీఎం చంద్రబాబును మెచ్చుకుంటూ పవన్ స్పెషల్ ట్వీట్!**

భారీ వరదలు తెలుగు రాష్ట్రాలను వణికించిన విషయం తెలిసిందే. దీంతో వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు సహాయ చర్యలు ముమ్మరం చేశాయి. ముఖ్యంగా ఏపీలో సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించడం, నేరుగా వరద బాధితుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం ప్రత్యేకంగా నిలిచింది. బాధితులు పస్తులు ఉండకుండా డ్రోన్లను ఉపయోగించి ఆహారాన్ని అందించారు. ఇలా డ్రోన్ సహాయంతో వరద బాధితులకు ఆహారాన్ని అందించిన ఫొటోలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుపై జనసేనాని ప్రశంసలు కురిపించారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేసేందుకు వినూత్న మార్గాలను అన్వేషించే చంద్రబాబును తప్పకుండా అభినందించాలని ట్వీట్ చేశారు. 'డ్రోన్ల ద్వారా వరద బాధితుల బాధలను ఎలా తగ్గించవచ్చో ఈ ఫొటోలను చూస్తుంటే మనకు అర్థమవుతోంది. ఆపదలో ఉన్నవారికి సహాయం చేసేందుకు వినూత్న మార్గాలను అన్వేషించే ముఖ్యమంత్రి చంద్రబాబును మనం తప్పకుండా అభినందించాలి. మీ నుంచి చాలా నేర్చుకోవాలి సర్. ఏపీలో మీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం అందరికీ స్ఫూర్తినిస్తుంది" అని పవన్ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

## వరద ప్రాంతాల్లో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఏరియల్ సర్వే

ప్రధాని నరేంద్ర మోదీ సూచనల మేరకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేడు విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. ఈ సాయంత్రం గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్న శివరాజ్ సింగ్ కు కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి స్వాగతం పలికారు. అనంతరం, హెలికాప్టర్ లో ఏరియల్ సర్వే చేశారు. నారా లోకేశ్ తో కలిసి శివరాజ్ సింగ్ చౌహాన్ బుడమేరు క్యాచ్ మెంట్ ఏరియాలను, వరద ముంపు ప్రాంతాలైన జక్కంపూడి పాల ఫ్యాక్టరీ, కండ్రిక, సింగ్ నగర్ లను హెలికాప్టర్ నుంచి పరిశీలించారు. ఈ సందర్భంగా... వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని నారా లోకేశ్ కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు వివరించారు.

## వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్



టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో పోలీసులు ఇప్పటికే వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ ను అరెస్ట్ చేయడం తెలిసిందే. తాజాగా, ఈ కేసులో మరో నిందితుడు, వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను బెంగళూరులో అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. అప్పిరెడ్డిని పోలీసులు కోర్టులో హాజరు పరిచేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కాగా, నందిగం సురేశ్ కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఆయనను గుంటూరు జైలుకు తరలించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, ఈ కేసులో వైసీపీ నేతలు తలశిల రఘురామ్, దేవినేని అవినాశ్ కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వారి కోసం పోలీసులు 12 బృందాలను ఏర్పాటు చేసి, తీవ్ర స్థాయిలో గాలిస్తున్నారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ నేతలకు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించిన సంగతి తెలిసిందే.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ కెవిజి సత్యనారాయణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

భారతదేశంలో అతిముఖ్యమైన పండగల్లో వినాయక చవితి ఒకటి. జిల్లా ప్రజలంతా పండుగలో పాల్గొనేటప్పుడు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముఖ్య జాగ్రత్తలను తెలియచేస్తూ ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ కెవిజి సత్యనారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ముందుగా మండపాల నిర్వహులు కచ్చితంగా విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవాలన్నారు. అందుకోసం మీసేవలో నమోదు చేసుకోవాలన్నారు. వెనువెంటనే విద్యుత్ శాఖ అధికారులు తాత్కాలిక విద్యుత్ సరఫరా అందిస్తారన్నారు. విద్యుత్‌కి సంబంధించిన ప్రతి వైర్‌ని ఇన్సులేషన్ చేసుకోవాలని తెలిపారు. విద్యుత్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నిబంధనలు లేని విద్యుత్ వాడకం చట్టరీత్యా నేరమని, ఒకవేళ అలాచేస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు. తెలిపారు. జిల్లా ప్రజలు అంత విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండగ చేసుకోవాలి అని ఎస్.ఈ కోరారు.

# ఘనంగా గురు పూజోత్సవం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

గురువే మనకు ప్రత్యక్ష దైవమని, ఉత్తమమైన వ్యక్తిని తయారు చేయడమే విద్య పరమార్థమని, అది ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని, ప్రతి ఒక్కరం గురువుల సేవలను స్మరించుకొని వారిని ఘనంగా సన్మానించుకోవడం మన బాధ్యతని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాల్లో జరిగిన గురు పూజోత్సవం-2024 కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ, శిష్యుల ఎదుగుదలే గురుదక్షిణగా భావించే పూజ్యులైన గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన ఉత్తమ అధ్యాపకులు, మేధావి, పండితుడు, భారత తొలి ఉప రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సెప్టెంబర్ 5న ఆయన గౌరవార్థం టీచర్స్ డేగా యావత్ భారత దేశం జరుపుకుంటుందన్నారు. ఈ రోజు విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించి గౌరవించడమే గురు పూజోత్సవం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఉపాధ్యాయుల గురించి దివంగత భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లు ఈ ప్రపంచంలో ఎన్ని వందల వృత్తులు ఉన్నా.. వారందరినీ తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి ఒక్కటేనని, అందుకే టీచర్లంటే నాకెంతో గౌరవమని అన్నారు. విద్య మీద ఉన్న ఆసక్తితోనే నేను, నా కుటుంబ సభ్యులు బీవీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూతను కొనసాగిస్తున్నామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ బడి, బాధ్యత, భవిష్యత్తుని పరిచయం చేసిన మా గురుదేవులను స్మరించుకుంటూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన 62 మంది గురువులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంచి సమాజాన్ని స్థాపించడానికి మీ వంతు కృషి చేయాలని కోరుతున్నానని వెంకాయమ్మ, ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఈ రోజు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల పురస్కారాల ప్రధాన ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపు కుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్య ద్వారా ప్రతి ఒక్కరు ఉన్నత స్థానాలకు చేరుకోవడం వెనుక గురువు కృషి దాగి ఉందని, ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు తోపాటు సంస్కారాన్ని అలవర్చి రేపటి పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యతను నిర్వర్తిస్తున్నారన్నారు. పిల్లల్లో వున్న సృజనాత్మకతను కచ్చితంగా అంచనా వేసి ఎప్పుడు ఎవరికి వేటిని బోధించాలో తెలిసిన వారే నిజమైన గురువు అని అన్నారు. విద్యార్థుల విజయాలను తన విజయాలుగా భావించి సంతోషించేవారే ఉపాధ్యాయులు అని జిల్లా కలెక్టర్ అన్నారు. తనకు విద్యను అందించిన ఉపాధ్యాయుల ను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గుర్తుచేసుకున్నారు. తన జీవితంలో వస్తున్న సమస్యలను, ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలి అనే నెపుణ్యాన్ని విద్యార్థులకు విద్యార్థి దశ నుండే బోధించాలని జిల్లా కలెక్టర్ , ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లాలోని ప్రతి స్కూల్ లో ప్రతి విద్యార్థికి ప్రేరణ, ఆదర్శంగా ఉండాల్సిన (తరువాయి 4లో...)

# రిమ్స్ డాక్టర్ సునీల్‌ను సస్పెండ్ చేయాలి

ఎస్సీ పేషెంటుకు ట్రీట్మెంట్ నిరాకరించి బయటికి గెంటేసిన భాషా డాక్టర్

ట్రీట్మెంట్ రికార్డులు మాయం

సెప్టెంబర్ 10న టీమ్ ఆఫ్ డాక్టర్స్ తో విచారణ

దళిత నేత సుజన్ మాదిగకు రిమ్స్ సూపరింటెండెంట్ దుర్గాదేవి హామీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

ఎస్సీ పేషెంట్ మక్కెన వర కుమార్‌కు ట్రీట్మెంట్ నిరాకరించి, రిమ్స్ నుంచి బయటకు పంపించిన డాక్టర్లు సునీల్, భాషలపై టీమ్ ఆఫ్ డాక్టర్స్‌తో విచారణ జరిపిస్తామని రిమ్స్ సూపరింటెండెంట్ దుర్గాదేవి మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగకు తెలిపారు. జూన్ 13న ఎస్సీ మాల కులానికి చెందిన మక్కిన వర కుమార్ అనే ఆటో డ్రైవర్‌ను ముగ్గురు యువకులు మంగమూరు డొంక, దక్షిణ బైపాస్ సిగ్నల్ లైట్స్ సమీపంలో అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. తీవ్రంగా గాయపడిన వర కుమార్ రిమ్స్‌లో చేరగా కుమార్ పై దాడి చేసిన వ్యక్తుల ప్రోత్సాహంతో డ్యూటీ డాక్టర్లు సునీల్ గవాస్కర్, భాషలు ట్రీట్మెంట్ (తరువాయి 4లో...)

# లైన్‌మెన్ కోటేశ్వరరావు కుటుంబానికి మంత్రి గొట్టిపాటి సాయం అందజేత

(షణ్ముఖ వెలుగు, అమరావతి, సెప్టెంబర్ 5)

విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో పాల్గొని వస్తూ వరదలో కొట్టుకుపోయిన లైన్‌మెన్ వజ్రాల కోటేశ్వరరావు కుటుంబానికి ప్రభుత్వం తరపు నుంచి అందాల్సిన సాయాన్ని గురువారం సాయంత్రం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అందజేశారు. ఎక్స్ గ్రేషియా రూ.25 లక్షలతో పాటు విద్యుత్ శాఖ నుంచి కోటేశ్వరరావుకు అందాల్సిన మరో రూ.13 లక్షలను ఆయన భార్య మాధవికి అందజేశారు. దీంతో పాటు విద్యుత్‌శాఖలో మాధవికి ఉద్యోగం ఇస్తున్న నియామక పత్రాన్ని కూడా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్వయంగా ఇబ్రహీంపట్నంలోని బాధితుని ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ కోటేశ్వరరావు పిల్లల చదువులకు అయ్యే ఖర్చులకు సంబంధించి గ్రాడ్యుయేషన్ పూర్తి అయ్యే వరకు ప్రతీ ఏటా విద్యుత్‌శాఖ నుంచి రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం బాధిత కుటుంబానికి అందాల్సి ఎక్స్ గ్రేషియాను అందించినట్లు పేర్కొన్నారు. కోటేశ్వరరావుని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు. వృత్తి పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి కోటేశ్వరరావు అని చెప్పారు. ఇలాంటి నిబద్ధత గల ఉద్యోగుల విషయంలో తమ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, శాఖాధికారులు పాల్గొన్నారు.





# ఘనంగా గురు పూజోత్సవం














బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. జిల్లాలో 72 శాతం మాత్రమే అక్షరాస్యత శాతం వుందని, అక్షరాస్యతా శాతాన్ని పెంపొందిచాల్సిన భాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలన్న లక్ష్యంతో జిల్లాలో గత ఆగష్టు మాసం 1 నుంచి 31 తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 30 మంది పిల్లలను బడిలో చేర్పించడం జరిగిందన్నారు. 0-18 వయస్సు గల పిల్లల భవిష్యత్ ను దృష్టిలో వుంచు కొని జిల్లాలో బంగారు బాల్యం అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వం ద్వారా అందుతున్న అన్నీ సేవలు వారికి సమగ్రంగా అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలమన్నారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిం చారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ తన శిష్యులు ఎదుగుదలనే గురుదక్షణగా భావించే ఒకే వ్యక్తి ఉపాధ్యాయుడని, ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు తోపాటు సంస్కారాన్ని అలవర్చి రేపటి పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యతను నిర్వర్తిస్తున్నారన్నారు . పిల్లలకు బుద్ధి, వికాసం, జ్ఞానం అనేవి ఉపాధ్యాయుల ద్వారానే సంక్రమిస్తాయన్నారు. తాను కూడా ఉపాధ్యాయ వృత్తి నుండే ఈ స్థాయికి రావడం జరిగిందని ఆమె గుర్తు చేసుకున్నారు. దర్శి నియోజకవర్గం ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఇంత మంచి కార్యక్రమానికి హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గురువు లేకపోతే ఎవరూ సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగలేరని, విద్యార్థులకు చదువు తోపాటు సంస్కారాన్ని అలవర్చి రేపటి పౌరులుగా తీర్చిదిద్దుతున్న గురువులను నేను సన్మానించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన 62 మంది ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల అలంకరించి పుష్ప గుచ్చాలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, ఉప విద్యా శాఖాధికారి సుబ్బారావు, విద్యా శాఖ అధికారులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ డాక్టర్ సునీల్‌ను సస్పెండ్ చేయాలి

చేసేందుకు నిరాకరించి, కుమార్‌ను రిమ్స్ నుంచి బలవంతంగా పంపించి వేశారు. డాక్టర్ల ఒత్తిడితో వెళ్లిపోయిన కుమార్ నొప్పులు ఎక్కువ కావడంతో 108 కి ఫోన్ చేసి మరలా రిమ్స్‌లో అడ్మిట్ అయ్యారు. ఎక్సరే, స్కానింగ్ తీసి చూడగా, కుమార్ ఒంట్లో తీవ్ర గాయాలు కనిపించాయి. రిబ్స్ ఫ్రాక్చర్ అయ్యాయి. వర కుమార్ ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసిన పోలీసులకు డాక్టర్లు ఇచ్చిన రిపోర్టులో కుమారుకు నిజంగా తగిలిన గాయాల గురించి రిమ్స్ డాక్టర్లు ప్రస్తావించలేదు. దీంతో పోలీసులు కూడా నిందితులపై బలమైన సెక్షన్లు లేకుండానే కేసు నమోదు చేశారు. రిమ్స్‌లో తాను ట్రీట్మెంట్ తీసుకున్న రికార్డులు కూడా మాయం చేశారని రిజిస్టర్లలో పేర్లు పోటీ వేశారని బాధితుడికి తెలిసింది. డాక్టర్ల వైపు నుంచి పోలీసుల వైపు నుంచి తనకు అన్యాయం జరుగుతుందని గ్రహించిన వర కుమార్ దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్రరావు, కొమ్ము సుజన్ మాదిగ, దారా అంజయ్యలను ఆశ్రయించారు. ఈ క్రమంలో నీలం నాగేంద్ర, సుజన్ మాదిగ, దారా అంజయ్యలు బాధితుడు వరకుమార్ను వెంటబెట్టుకొని గురువారం మధ్యాహ్నం రిమ్స్ సూపర్నెంట్ దుర్గాదేవిని కలిశారు. డ్యూటీ డాక్టర్లు సునీల్ గవాస్కర్ మరియు భాషలపై సుజన్ మాదిగ ఫిర్యాదు చేశారు. డ్యూటీ డాక్టర్లు మానవత్వం లేకుండా ప్రవర్తించారని, డాక్టర్ వృత్తికే కళంకం తెచ్చారని, పేషెంట్ ట్రీట్మెంట్ నిరాకరించటం మానవ హక్కుల ఉల్లంఘన అని, రికార్డుల్లో పేషెంట్ పేరు తొలగించడం, పేషంట్ రిజిస్టర్లు చించి వేయడం చట్టప్రకారం నేరమని, బాధ్యులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. నీలం నాగేంద్ర మాట్లాడుతూ, జిల్లాలోని పీహెచ్సీలు ప్రాంతీయ వైద్యశాలల్లో ఎస్సీ, ఎస్టీలు ఇతర కులాల వలన గాయపడి వెళ్లిన సందర్భాలలో అడ్మిట్ చేసుకోవడం లేదని, ఒంగోలు రిమ్స్ కి వెళ్లాలని సూచిస్తున్నారన్నారు. మార్కాపురంలో దమ్ము నరసింహ కుమార్ ను చేర్చుకోకపోవడంతో రిమ్స్ లో తామంతా వచ్చి అడ్మిట్ చేయాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు. డ్యూటీ డాక్టర్లు దందాకు పాల్పడుతున్నారని, ఎస్సీ ఎస్టీ బాధితులు రిమ్స్‌కు వచ్చినప్పుడు అవుట్ పోస్ట్ పోలీసులకు ఇంటిమేషన్ ఇవ్వడం లేదన్నారు. బాధితుడి ఊర్లో ఉండే పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేసుకోవాలని పంపిస్తున్నారని నాగేంద్ర తెలిపారు. కొమ్ము సుజన్ మాదిగ, నీలం నాగేంద్రరావు ఫిర్యాదు స్పందించిన రిమ్స్ సూపర్నెంట్ దుర్గాదేవి, వర కుమార్ ఘటనలో అభియోగాలు ఎదుర్కొంటున్న డాక్టర్లు సునీల్ గవాస్కర్, భాషల పై విచారణకు ఆదేశించారు. సెప్టెంబర్ 10న నలుగురు బీమా డాక్టర్స్‌తో విచారణ నిర్వహించనున్నట్లు, విచారణలో డాక్టర్లు తప్పు చేశారని తేలితే వారి పై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రిమ్స్ సూపర్నెంట్ దుర్గాదేవి స్పష్టం చేశారు.

## కదిరి బాబురావు విద్యాసంస్థలకు కెనరా బ్యాంక్ ఏటిఎం మంజూరు

(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 5)

సిఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలలో నూతనంగా కెనరా బ్యాంక్ వారు ఏటిఎంను మంజూరు చేశారు. చీఫ్ మేనేజర్ గురువారం మంజూరు ఉత్తర్వులను విద్యాసంస్థల సెక్రటరీ , కరస్పాండెంట్ కదిరి పార్థసారథికి అందజేశారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ విద్యాసంస్థలలో ఏటిఎం వలన విద్యార్దులకు చాలా ఉపయోగపడుతుందని, అందరూ ఏటిఎంనీ ఉపయోగించుకోవాలని సూచించారు. డబ్బులు డిపాజిట్ ,ట్రాన్స్ఫర్ చేసుకోనే సదుపాయం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థలలోని విద్యార్థులకు,ఉపాధ్యాయులకు,అద్యాపకేతర సిబ్బందికి ,జీరో బ్యాలెన్స్ ఖాతాలు ఓపెన్ చేసుకోవచ్చని మేనేజర్ చెప్పారు. అదేవిధంగా టీచర్స్ డే సందర్భంగా కెనరా బ్యాంక్ మేనేజర్ కదిరి బాబురావు విద్యాసంస్థల ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ విశ్వ నారాయణ షిండే, మేనేజర్ విజయలక్ష్మి ,కళాశాలల డిన్స్ డాక్టర్ నున్నా త్రిమూర్తులు, డాక్టర్ పి వీరన్న గౌడ్,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జనుమాల నాగయ్య పుట్టినరోజు వేడుకలు





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 5)

మార్కాపురం పట్టణంలోని బహుజన సైన్యం వ్యవస్థాపక అధ్యక్షులు జనుమాల నాగయ్య పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు ఆయన కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిగ్ టీవీ మార్కాపురం ప్రతినిధి కోటి, తిమూతులు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మందుల కొరత లేకుండా చూడాలి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 5)

గిద్దలూరు పట్టణంలోని కుమ్మరామంకట్ట సమీపంలోని అర్బన్ హెచ్ సి సెంటర్‌లో మందుల కొరత ఏర్పడింది. చిన్నపాటి అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లినా చికిత్స భారంగా మారింది. మరో వైపు చిన్నపాటి ఆరోగ్య సమస్యలకు ఇచ్చే మందులు కూడా లేవని బయట కొనుగోలు చేసుకోవాలని చెప్పటంతో స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీస అవసరాలు ఏర్పాటు చెయ్యలేని పరిస్థితుల్లో ఇంత ఖర్చు పెట్టి ఆసుపత్రి కట్టడం ఎందుకంటూ విమర్శలు కురిపిస్తున్నారు. అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. గిద్దలూరు నియోజకవర్గ బిజెపి సహ సమన్వయ కర్త గుమ్మా రాముడు, అర్బన్ హెల్త్ సెంటర్లో మందులు కొరత సమస్యను తెలుసుకున్న బీజేపీ కో-కన్వీనర్ గుమ్మ రాముడు సమస్య పై అధికారులతో మాట్లాడారు. మందులు అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు.

## మాచర్ల ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాజుల ముక్కంటికి ఘనసన్మానం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 5)

మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాచర్ల నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, కాకతీయ దినపత్రిక మాచర్ల పట్టణ విలేఖరి గాజుల ముక్కంటిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గాజులు ముక్కంటి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని, పాత్రికేయునిగానే కాక ఉపాధ్యాయునిగా కూడా గుర్తించి తనను సన్మానించడం సంతోషకరమని అన్నారు. ఇంతటి ప్రేమను రాగాలను నా మీద చూపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు, పలువురు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు

## అందుకున్న దాసరి గురుస్వామి సత్కరించిన కలెక్టర్ తమీమ్ అన్సారియ



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 5)

కొమరోలు మండలం అల్లి నగరం మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామిని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ, ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి సుభద్ర, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్, మార్కాపురం ఉపవిద్యా శాఖ అధికారి చంద్రమౌళీశ్వర్ శాలువాతో సర్టిఫికెట్‌తో మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడుగా కేవలం ఒక్క ఏడాదిలోనే ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డును పొందడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని కోరారు.

# ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత

## దాసరి గురుస్వామిని సత్కరించిన గాండ్ల సంక్షేమ సంఘం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

గురువారం ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలోని కలెక్టరేట్ ఆఫీస్ ప్రాంగణంలోని స్పందన భవనము నందు ప్రకాశం జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డును కలెక్టర్ తమిమ్ అన్సారియా, విద్యాశాఖ అధికారి సుభద్ర, జిల్లా పరిషత్ చైర్మన్ వెంకాయమ్మ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మార్కాపురం డివైఇఓ చంద్రమౌళీశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా ప్రకాశం జిల్లా గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు దాసరి నాగరాజు, చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, శ్రీనివాసులు ఊటుకూరి ప్రసాద్, వరికుంట్ల హనుమంతరావు, సురేష్, ఫణిమాధవి, దాసరి లక్ష్మి శివిని రాధ, నిరంజన్, యోచిత ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాసరి గురుస్వామికి ఉత్తమ అవార్డు రావడం చాలా సంతోషకరమని అభినందనలు తెలిపారు.

# నెల్లూరు రెడ్ క్రాస్ స్పాస్టిక్ సెంటర్‌లో గురుపూజోత్సవ కార్యక్రమం

## హాజరై ఉపాధ్యాయులను సత్కరించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 5)

నెల్లూరు రెడ్ క్రాస్ స్పాస్టిక్ సెంటర్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ చైర్మన్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై..సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులతో కలిసి,రెడ్ క్రాస్ చైర్మన్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులను సన్మానించారు. సమాజానికి ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు ఎనలేనివని రెడ్ క్రాస్ చైర్మన్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అన్నారు.

# లక్కిశెట్టిపాలెంలో ఉచిత మెడికల్ క్యాంపు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 5)

సీజన్ వ్యాధులు ప్రభలుతున్న నేపథ్యంలో గురువారం పొదిలి నగర పంచాయతీ పరిధిలోని లక్కిసెట్టిపాలెంలో యుపిహెచ్‌సి డాక్టర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి లార్వా సర్వే, ఫీవర్ సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు కన్వీనర్ జ్యోతి మల్లిఖార్జున, మాజీ వార్డు సభ్యురాలు జ్యోతి మల్లీశ్వరి, ఎంఎల్‌హెచ్‌పి సుప్రజ, ఏఎన్ఎంలు విజయ, రాణి, ఆశలు ఎం సుజాత, నాగమణి, పి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ రూ.కోటి ప్రత్యక్ష సాయం

- నాలుగు రోజులుగా లక్షమందికి పైగా
- ఆహార ప్యాకెట్లు, లక్షన్నర తాగునీటి బాటిళ్లు పంపిణీ
- వరద బాధితులకు 90 వేలకు పైగా పాల ప్యాకెట్లు
- బాధితులను ఆదుకునే దిశగా దాతలు ముందుకు రావాలి








(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 5)

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. భారీ వరదల కారణంగా ఇబ్బంది పడుతున్న ప్రజలకు తన వంతు సహాయం అందించారు. విజయవాడ, బాపట్ల, రేపల్లె వంటి ప్రాంతాల్లో సాయం కోసం ఎదురు చూస్తున్న వరద బాధితుల కోసం సుమారు కోటి రూపాయలకు పైగా ప్రత్యక్ష సాయాన్ని అందించారు. వరద బాధితుల అండగా నిలబడేందుకు తొలి రోజు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు అద్దంకి నియోజకవర్గం నుంచి ఆహార ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు, పాలును అందించారు. తొలి రోజు సుమారు 40వేలకు పైగా ఆహార ప్యాకెట్లును విజయవాడలోని సింగ్ నగర్ చుట్టు పక్కల ప్రాంతాల్లో పంపిణీ చేశారు. ప్రతీ ఒక్క ఆహార ప్యాకెట్ తో పాటు వాటర్ బాటిల్ కూడా ఉంచారు. అంతేగాక అదే రోజు మరో 25 వేల వాటర్ బాటిళ్లను బాధితుల కోసం పంపించారు. రెండో రోజూ కూడా అరవై వేల ఆహార ప్యాకెట్లను, వాటర్ బాటిళ్లను విజయవాడలోని రాజరాజేశ్వరి నగర్, సింగ్ నగర్ ప్రాంతాలతో పాటు సొంత జిల్లా బాపట్లలోని పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు పంపిణీ చేశారు. మూడు రోజు వరదల్లో చిక్కుకున్న చిన్నపిల్లలు, వృద్ధుల కోసం 15 వేల పాల ప్యాకెట్ల, 30 వేల వాటర్ బాటిళ్లను సేకరించి విజయవాడలోని ఓల్డ్ రాజరాజేశ్వరి పేటకు పంపించారు. అంతేగాకుండా బాపట్ల జిల్లాలోని లంక గ్రామాలకు కూడా పాల ప్యాకెట్లతో పాటు వాటర్ బాటిళ్లను అందించారు. నాలుగో రోజు గొల్లపూడి, సింగ్ నగర్, వైఎస్ఆర్ కాలనీ లోని వరద బాధితులకు పాల ప్యాకెట్లతో పాటు, మంచి నీటి బాటిళ్లను అందించారు. మొత్తంగా గడిచిన నాలుగు రోజులుగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ వరద బాధితుల కోసం కోటి రూపాయిల మేర తక్షణ సాయాన్ని అందించారు. విజయవాడ, బాపట్ల లోని వివిధ ప్రాంతాల్లో వరద బాధితులకు తాను చేయదగిన సాయం అందించినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఒకవైపు బాపట్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూనే తన అనుచరులతో సాయంతో బాధితులకు ఎప్పటికప్పుడు ఆహారం, నీరు, పాలు అందించగలిగినట్లు పేర్కొన్నారు. వరద బాధితులకు సాయం చేసేందుకు దాతలు, కంపెనీలు ముందుకు రావాలని కోరారు.

# విసి ప్రొఫెసర్ మూర్తికి టీచర్స్ డే శుభాకాంక్షలు

## ఘన సన్మానం చేసిన ప్రధానాచార్యులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తికి గురువారం పలు విద్యా బోధనా కళాశాలలకు చెందిన ప్రదానాచార్యులు ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్కాపురం,గిద్దలూరుకు చెందిన పలు కళాశాలల అధినేతలు గురువారం ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకొని ఘనంగా సత్కరించారు. తర్లుపాడు లోని స్నేహ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కరస్పాండెంట్ జివి సుబ్రహ్మణ్యం, హజరత్ అమీరుద్దిన్ బి.ఎడ్ కాలేజీ ప్రిన్సిపాల్ షేక్.చాంద్ బాషా, బెల్లంకొండ సుధా కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ బి చంద్ర శేఖర్, మేడపిలోని శ్రీ వాణి అండ్ రమా బిఎడ్ కాలేజి ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణతో పాటు బిఎడ్ కాలేజీల యాజమాన్యాల ప్రతి నిధులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చాంద్ బాషా ప్రత్యేకంగా తయారు చేయించిన బొకేను ప్రొఫెసర్ మూర్తికి అందజేసి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహ బిఎడ్ కళాశాల కరస్పాండెంట్ జివి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయ అభివృద్ధి కోసం యూనివర్సిటీ అధికారులు శాయశక్తులా కృషి చేస్తున్నారని తెలిపారు. నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం అభివృద్ధి కోసం తాము సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. ఇటీవల ముగిసిన మొదటి సెమిస్టర్ పరీక్షలు సజావుగా, సక్రమంగా జరిగాయన్నారు. ఇదే సమయంలో పలు సాంకేతిక పరమైన ఇబ్బందుల కారణంగా పరీక్షలు వ్రాయకుండా వెనుదిరిగిన విద్యార్థులకు మానవతా దృక్పథంతో మరలా మొదటి సెమిస్టర్ పరీక్షలను నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రధానాచార్యులు విసి ప్రొఫెసర్ మూర్తికి కరస్పాండెంట్ జివి సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ చాంద్ బాషా, తదితరులు విజ్ఞప్తి చేశారు.

# విజయవాడ వరద బాధితులకు సీఎం సహాయనిధికి మాగుంట రూ.1.50 కోట్ల విరాళం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఈ రోజు విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి రూ.కోటి యాభై లక్షల రూపాయల చెక్కును అందజేసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి, అల్లుడు ఆనం శివ కుమార్‌రెడ్డి, సహాయం అందించిన మాగుంట కుటుంబాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు.



# విశ్వ విద్యాలయాలలో చదువులు పూర్వ జన్మ సుకృతమే సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఆదర్శనీయమన్న వైస్ ఛాన్సలర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

ఎంతో ఉన్నతమైన ఆశయాలను,లక్ష్యాలను దృష్టి లో ఉంచుకొని ఏర్పాటు చేయబడిన విశ్వ విద్యాలయాలలో చదువులు కొనసాగించడమనేది విద్యార్థులకు పూర్వ జన్మ సుకృతమే అని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు గురువారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ విద్యాబుద్ధులు నేర్పి, ఉత్తమ జీవితానికి బాటలు చూపే ఉపాధ్యాయులు గురువులే కాకుండా సమాజానికి మార్గ నిర్దేశకులని పేర్కొన్నారు. ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మన దేశ రెండో రాష్ట్రపతి, మేధావి, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతికి గుర్తుగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించు కుంటున్నామని అన్నారు.ఆంధ్రా టూన్ వర్శిటీకి ఉప కులపతిగా ఉన్న కాలం లోనే రాజమండ్రి,విజయవాడ ప్రాంతాల్లో పి.జీ. కేంద్రాల ఏర్పాటుకు రూపకల్పన చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఆ విధంగా యూనివర్సిటీలకు అనుబంధంగా పోస్టు గ్రాడ్యుయేషన్ సెంటర్ల ఏర్పాటుకు సర్వేపల్లి రాధాకృష్ణన్ రూపకల్పన చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దేశానికి అత్యంత విలువైన సేవలు అందించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం నేటి యువతకు ఎంతో ఆదర్శనీయమని,



అందుకే మానవ జీవన వికాసానికి ఆదరణ గురువేనని అందువల్లనే పెద్దలు మాతృదేవోభవ...పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అని అన్నారని ప్రొఫెసర్ మూర్తి గుర్తు చేశారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సమావేశపు హాలులో జరిగిన ఈ కార్యక్రమానికి ఏ.కే.యూ. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి రాజమోహన్ అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మణి యూనివర్సిటీ అధ్యాపకులను సాదరంగా వేదిక పైకి ఆహ్వానించారు. సమావేశం అనంతరం ఎం.బి.ఏ విద్యార్థులు హెచ్.ఓ.డి.డాక్టర్ బి.పద్మజ పర్యవేక్షణలో స్థానిక అధ్యాపకులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేస్తూ భారీ కేక్ కట్ చేశారు. కంప్యూటర్ సైన్స్, ఆక్వా కల్చర్ విద్యార్థులు, ఇతర కోర్సులకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మణి తదితరులను కళాశాల విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణతో కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సి.డి.సి.డీన్ డాక్టర్ జి.సోమ శేఖర, సి.ఈ. డాక్టర్ కే.వి.ఎన్.రాజు, ఏ.సి.ఈ డాక్టర్ బి.పద్మజ, స్టూడెంట్ అఫైర్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ అంచుల. భారతీ దేవి, అకడమిక్ డీన్ డాక్టర్ గంగాధర్, చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.వెంకటేశ్వర రెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవి వర ప్రసాద్,ఏ.కే.యూ. ఫైనాన్స్ ఆఫీసర్ కే.వి.కృష్ణా రావు తోబాటు అధ్యాపక, బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు - అధ్యాపకులు నిరంతరం ప్రవహించే సెలయేరు లాంటివారు







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 5)**

గురువారం బిట్స్- బెల్లంకొండ కాలేజీ ప్రధాన ప్రాంగణం ఆవరణలో గురుపూజోత్సవం విద్యార్థులు నిర్వహించారు. ముందుగా కాలేజీ వ్యవస్థాపకులు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సెక్రెటరీ, కరస్పాండెంట్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు ప్రసంగిస్తూ నాభూతో నభవిష్యత్ అన్న చందంగా ఒక నిరుపేద బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి భారత మాత ముద్దుబిడ్డగా, తత్వవేత్తగా, ఆచార్యునిగా.. గురువులలో బ్రహ్మగా...విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా, రాజనీతిగ్నునిగా భారతదేశ అత్యన్న తమైన రాష్ట్రపతి పదవిని అలంకరించి... భారత దేశ కీర్తి ప్రతిష్టలు అంతర్జాతీయ స్థాయిలో ఎగురవేసిన యుగపురుషుడు,బహుఖ ప్రజ్ఞా శాలి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారని ఆయన మన దేశానికి చేసిన సేవలను గూర్చి కొనియాడారు. " ఉపాధ్యాయులు - అధ్యాపకులు నిరంతరం ప్రవహించే ఒక సెలయేరు లాంటివారనీ " సెల యేటికి పాత నీరు



పోయి కొత్త నీరు చేరినట్లు... అధ్యాపకులు కేవలం పాత పరిజ్ఞానంకే పరిమితం అవ్వకుండా ఎప్పటి కప్పుడు క్రొత్త క్రొత్త విషయాలు సేకరించి,కొనిపెట్టి,కనుగొని,క్రొత్త జ్ఞానాన్ని ఆర్జించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ , ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ప్రసంగిస్తూ " ఉపాధ్యాయులు జాతిని తీర్చిదిద్దే శిల్పులన్నారు" భారతీయ సమాజం, గురుకులాలుగా... గురు పరంపరగా..., భారత జాతి, ముడిపడి ఉందన్నారు. జగద్గురువును ఇచ్చిన పవిత్ర దేశం భారతదేశం అంటూ.. . ఇలాంటి దేశంలో గురువులను, ఆచార్యులను, ప్రాచార్యులను, ఉపాధ్యాయులను, గౌరవించాలన్నారు. అప్పుడే సమాజం మూడు పూలు ఆరకాయలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ నారపుసెట్టి నాయుడు, బీఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ తోట శ్రీనివాసులు ప్రసంగిస్తూ సెప్టెంబర్ 5 తేదీని టీచర్స్ డే గా యావత్ భారత్ దేశమే కాకుండా ప్రపంచ దేశాలు కూడా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించి నిర్వహించడం ఉపాధ్యాయ - అధ్యాపక వృత్తికే గర్వకారణం అన్నారు. ఉపాధ్యాయుడు సూర్యుడి లాంటి వాడని తన జ్ఞాన వెలుగులతో విద్యార్థులను నిత్యం ప్రకాశించేలా చేస్తాడని అన్నారు. విద్యార్థులు పి. లోకేష్ నాయక్, పి.మౌనిక తదితరులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు... అసోసియేట్ ప్రొఫెసర్, అధ్యాపకులు ఝాన్సీ ప్రియా నాయుడు, మెహ్రాజ్, షేక్ హామీద, మద్దుల కుమారి శ్రీలక్ష్మి, కుమారి ముల్లంగి ప్రణీత, కీర్తి, దావూరి గాయత్రి, కుమారి ప్రత్యూష, నేలటూరీ దిబ్బారెడ్డి, భార్గవ నాయుడు,తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## సీఎం చంద్రబాబు పై వైయస్ జగన్ విమర్శలు దుర్మార్గం

### యాగంటి మల్లికార్జునరావు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 5)**

మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు విలేకరులతో మాట్లాడుతూ వరద బాధితులను అన్ని విధాల ఆదుకోవడమమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం చంద్రబాబుపై మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విమర్శలకు పాల్పడటం దుర్మార్గమని ఆ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు మండిపడ్డారు. జరిగిన ప్రకృతి వైపరీత్యానికి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గురువారం విజయవాడలోని ముంపుకు గురైన పలు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం యాగంటి మల్లికార్జునరావు విలేకరులతో మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో బాధితులను ఆదుకునేందుకు స్వయంగా ముఖ్యమంత్రే అధికారగుణంతో రంగంలోకి దిగి పనిచేస్తుంటే, జగన్ బురద రాజకీయాలు చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ చేస్తున్న చీఫ్ పాలిటిక్స్ ను ప్రజలు నమ్మటం లేదన్నారు. ఎగువ నుంచి లక్షలాది క్యూసెక్కుల నీరు విజయవాడకు వస్తూ ఉంటే బుడమేరు కాలువ ద్వారా వచ్చిన 7 వేల క్యూసెక్కుల నీటితో పెద్ద ప్రమాదం ముంచు కొచ్చిందటూ, అది సీఎం చంద్రబాబు తప్పిదమంటూ జగన్ రాద్ధాంతం చేయడంలో అర్థం లేదన్నారు. విపత్తుల సమయంలో కుట్రపూత రాజకీయాలు పక్కనపెట్టి మానవతా దృక్పథంతో ఆపద సమయంలో ప్రజలను ఆదుకున్నప్పుడే ప్రజాదరణ లభిస్తుందని ఆయన హితవు పలికారు. విమర్శలు చేయడానికి సమయం సందర్భం ఉంటుందని, ఇప్పటికైనా జగన్ తన ధోరణి మార్చుకోవాలన్నారు. గత మూడు రోజులుగా తమ నాయకుడు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలోని పలు ప్రాంతాలలో బాధితులకు సేవలందిస్తున్నారని, బ్రహ్మారెడ్డి మనసున్న నాయకుడని నియోజకవర్గ ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## కమిషనర్‌ను కలిసిన కాటూరి శ్రీను

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 5)**

పొదిలి నగర పంచాయతీ కమిషనర్ పి శ్రీనివాసులును పొదిలి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## శాంతినికేతన్ యూపీ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం







**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 5)**

మండల కేంద్రమైన ఉలవపాడు శాంతినికేతన్ యుపి స్కూల్‌లో గురువారం గురుపూజోత్సవ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. కందుకూరు డిప్యూటీ డిఈఓగా విధులు నిర్వహిస్తూ గత నెలలో రిటైర్డ్ అయిన ప్రసాద్ రావు గురుపూజోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి ఆయన నుండి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ..ఉపాధ్యాయుడికి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టే సామర్థ్యం ఒక్క విద్యార్థికే ఉంటుందని ఉపాధ్యాయుడు విద్యార్థి భవిష్యత్తుకి ఉన్నతికి బాటలు వేసి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చి ఉపాధ్యాయుడు మాత్రం తరగతి గదిలో అదే బోర్డు వద్ద నిలబడి దిక్సూచిగా పనిచేస్తాడని సమాజాన్ని మేలుకొలిపే శక్తి ఒక్క ఉపాధ్యాయుడికే ఉందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలను విద్యార్థులు, కరస్పాండెంట్ వైఎస్ఆర్ బాబుజి, రిటైర్డ్ డిప్యూటీ డిఇఓ ప్రసాద్‌రావుని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు.

## గణేష్ ఘాట్‌లో ఏర్పాట్లు సర్వం సిద్ధం

### ప్రజలందరికీ పిలుపునిస్తున్నాం
### 11వ తేదీ సామూహిక నిమజ్జనానికి సిద్ధం కండి
### హైదరాబాద్ భాగ్యనగరం తరహాలో
### నెల్లూరు నగరంలో ఒకే రోజు సామూహిక నిమజ్జన కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 5)**

గణేష్ ఘాట్‌లో జరుగుతున్న పనులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పరిశీలించారు. ప్రతి ఒక్కరు కూడా అనుమతులు తీసుకోవాల్సిందే అందరూ కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. అంగరంగ వైభవంగా కులాలకు, మతాలకు పార్టీలకతీతంగా అందరం ఒకేరోజు గణనాథుని నిమజ్జనం నిర్వహిస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఒక్క నెల్లూరు నగర రూరల్ నియోజకవర్గం నుంచి కాకుండా కోవూరు, సర్వేపల్లి ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి గణేష్ ఘాట్‌లో నెల్లూరు చెరువులో ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి పాదాల చెంత ఈ గణేష్ నిమజ్జనాన్ని ఒక కన్నుల పండుగగా నిర్వహిస్తామన్నారు. భాగ్యనగరం హైదరాబాద్ తరహాలో నెల్లూరు నగరంలో కూడా ఒకేరోజు సామూహిక నిమజ్జనానికి పిలుపునిస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. 3వ సంవత్సరం కూడా గణేష్ ఘాట్ ఏర్పాట్లను పర్యవేక్షించే అవకాశం నాకు ఇచ్చిన నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిట్టి సత్య నాగేశ్వర రావు, గౌరవ అధ్యక్షులు బయ్యా వాసు, సభ్యులు వేలూరు మహేష్, మోహన్ రావు, శ్రీనివాసులు, మండ్ల ఈశ్వరయ్య, మల్లికార్జున, నూకరాజు మదన్ కుమార్‌రెడ్డి, కప్పిర శ్రీనివాసులు, చేజర్ల మహేష్, 41వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పాలూరు నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మామిడాల మధును పరామర్శించిన చేజర్ల



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 5)**

నెల్లూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మామిడాల మధు మాతృమూర్తి శాంతి ఇటీవల మృతి చెందగా తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి గురువారం నెల్లూరు కిసాన్ నగర్‌లోని వారి నివాసంలో మధుని,వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు పీఎల్ రావు,సురేష్ బాబు (రాజ),ఏస్ కె రసూల్, ఇంటురు విజయ్, ఇందుపురు మురళీ కృష్ణరెడ్డి, తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి కాకానితో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి భేటీ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 5)**

నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో భేటీ అయ్యారు. నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్ కాకాని క్యాంపు కార్యాలయంలో గురువారం నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాల పైన కొద్దిసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, మాజీ ఏఎంసి చైర్మన్ ఏసు నాయుడు తదితరులు ఉన్నారు.

## కంభం అర్బన్ కాలనీలో గురుపూజ మహోత్సవం




**(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 5)**

కంభం మండలం అర్బన్ కాలనీ ఉర్దూ స్కూల్ చైర్మన్ రజియా సుల్తానా ఆధ్వర్యంలో గురుపూజ మహోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి టీచర్లు ప్రసంగించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వారి జీవిత చరిత్ర గురించి పిల్లలను వివరించారు. ఈ సందర్భంగా టిడిపి 61వ బూత్ ఇంచార్జ్ జెడి బాబు, స్కూల్ ఇన్చార్జి రఫీని శాలువతో పూలమాలతో సత్కరించారు. ఇక్కడ టీచర్లందరూ కూడా విద్యార్థులకు అంకితభావంతో బోధిస్తున్నందుకు టీచర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నూరుల్లా ఖాద్రీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా స్కూల్లో టీచర్లు చెప్పే విధంగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని, దేశానికి ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, పఠాన్ ఇస్మాల్ ఖాన్ పాల్గొన్నారు.

## జీవీఎస్ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 5)**

మండల కేంద్రమైన ఉలవపాడు జి వి ఎస్ ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు కి ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పీవీ సుధాకర్ రావుకి ఉపాధ్యాయులచే సన్మానం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉలవపాడు గ్రామ వాస్తవ్యులు భోగినేని చెంచు రామానాయుడు, ఆయన సతీమణి కళ్యాణి హాజరై 2022-23 సంవత్సర టెన్త్ క్లాస్ ఫస్ట్ వచ్చిన డి సి సి వర్షిని కి 23 24 సంవత్సరం ఫస్ట్ వచ్చిన డి కీర్తన అనే విద్యార్థులకు గోల్డ్ మెడలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించి విద్యార్థిని, విద్యార్థులకు పలు ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ సందర్భంగా పి.వీ సుధాకరరావు, ఇతర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ దినోత్సవం గురించి విద్యార్థులకు సవివరంగా తెలిపారు.

# జాయింట్ కలెక్టర్ ఆదేశాలు అమలు చేయని తాళ్లూరు తహసీల్దార్

## చింతలపాలెం దళితుల భూమి విషయంలో భూ ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్నారు తహసీల్దార్‌తో దళిత నేత నీలం నాగేంద్రరావు

(షణ్ముఖ వెలుగు, తాళ్లూరు, సెప్టెంబర్ 5)
జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ చింతలపాలెం భూముల విషయంలో జారీచేసిన ఆదేశాలను తాళ్లూరు తహసీల్దార్ సింగారావు ఎందుకు అమలు చేయలేదని దళిత నేత నేలం నాగేంద్రరావు తాళ్లూరు తహసిల్దారును ఆయన కార్యాలయంలో గురువారం సాయంత్రం ప్రశ్నించారు. తాళ్లూరు మండలం చింతలపాలెం ప్రభుత్వ భూమిలో సుమారు 60 ఎకరాలు భూములున్న అగ్రకుల భూస్వాములు సాగు చేసుకుంటున్నారన్నారు. ఇవే భూముల్లో మరో 10 ఎకరాలు భూమిలేని ఎస్సీ, ఎస్టీలు సాగు చేసుకుంటున్నారు. ఈ ఎస్సీ ఎస్టీల సాగు భూమిపై కన్నేసిన ఆ గ్రామ అగ్రకుల భూస్వాములు 2021లో దాడి, భూ కబ్జాకు పాల్పడ్డారు బ్రహ్మయ్య ముఠాపై నెంబర్ 155/21 ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. డీఎస్పీ విచారణ చేసి కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేశారు. ఇటీవల ఎన్నికల అనంతరం స్థానిక వైసీపీ నేత ఎడ్ల.మల్లయ్య ముఠా ఎస్సీ ఎస్టీ కేసు జరిగి దళితులు సాగు చేసుకుంటున్నా సజ్జ పైరును దున్నించారు. అదేమని అడిగినందుకు బూదాల ఏసమ్మ తదితర మహిళలను దూషించి దాడికి పాల్పడ్డారన్నారు. తాళ్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అప్పటి ఎస్సై కేసు కట్టలేదన్నారు. తాళ్లూరు తహసీల్దార్‌కు రిపోర్టు కోసం రాశామన్నారు. భూ ఆక్రమణదారులు ఎడ్ల మల్లయ్య ముఠా కను సన్నల్లో వెలుగు వారి పాలెం ఇన్చార్జి విఆర్ఓ దళితుల భూముల్లో భూమిలోకి ప్రవేశించకూడదని బోర్డులు పెట్టించారన్నారు. కానీ 60 ఎకరాలు ప్రభుత్వ భూమి సాగు చేసుకుంటున్న భూస్వాముల భూముల్లో మాత్రం బోర్డులు పెట్టలేదన్నారు. ఈ విషయంపై భూములు సాగులో కూడా కుల వ్యవక్షత గురించి తాము జాయింట్ కలెక్టర్‌కు రెండు వారాల క్రితం ఫిర్యాదు చేశామన్నారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ స్పందించి వెంటనే తాళ్లూరు తాసిల్దారు సింగారావుకు ఫోన్ చేసి చింతలపాలెం ప్రభుత్వ భూములు అన్నింటిని సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించి జెండాలు బాత వలసినదిగా చెప్పారన్నారు. రాతపూర్వకంగా కూడా ఆదేశించారన్నారు. కానీ జాయింట్ కలెక్టర్ చెప్పిన గ్రామ సర్వేర్లు మరల దళితులు సాగు చేసుకుంటున్నా భూమిలోనే బోర్డులు పెట్టారు. ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నా భూముల్లో రెవిన్యూ వారు బోర్డులు పెట్టలేదు. అందుకని ప్రభుత్వ భూములు సాగులో ఈ కుల వివక్ష ఏమిటని ఈరోజు తాళ్లూరు తహసిల్దార్ సింగారావును ప్రశ్నించడం జరిగింది. భూమిలేని ఎస్సీ, ఎస్టీలు సాగు భూముల్లో నిషేధ బోర్డులు



పెట్టినట్లు భూములు ఉన్న భూస్వాములు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూముల్లో బోర్డులు ఎందుకు పెట్టలేదని జాయింట్ కలెక్టర్ ఆదేశాలు పాటించరా అని ప్రశ్నించారు. అంతట తహసిల్దారు మండల సర్వేర్ బాబురావు సీనియర్ అసిస్టెంట్ మూర్తి మరియు వీఆర్వో రమణారెడ్డి లను పిలిపించి రిపోర్టు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌ను కలిసిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనపర్తి ఆదాము మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గర్నెపూడి యోహాను, తదితరులు ఉన్నారు.

## ఉలవపాడు సెక్టర్ 2 అంగన్‌వాడీ కేంద్రంలో ఈసిసిఈ పోషణ మహోత్సవాలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 5)
మండల కేంద్రం ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో ఉలవపాడు సెక్టరు 2 అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ 2,4,5 మరియు కొల్లూరుపాడు సెక్టర్ 4లో ఈసిఈడే కార్యక్రమం ప్రతినెల 5వ తేదీన జరుగుతుందని సూపర్వైజర్ కె అంజమ్మ తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను గ్రామ పెద్దలను స్వచ్ఛంద సేవ సంస్థలను భాగస్వామ్యం చేసి పోషణ్ బీ పడాయి బి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాల గురించి చర్చించాలి. పిల్లల పోషణతో పాటు వారి మానసిక శారీరక అభివృద్ధికి మేధో వికాసానికి తోడ్పడే కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు తెలియజేసి, దీని ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధికి బలమైన పునాది వేసేలా చూడాలి. ఇందులో భాగంగా పోషణ మహోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు బాలింతలకు కిషోరి బాలికలకు ఇతరులకు పోషకాహారం గురించి పోష కాహారం గురించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగి ఉన్నా పౌష్టికాహారం రక్తహీనత చిరుధాన్యాలు వ్యక్తిగత పరిశీలనత బాల్య వివాహాల గురించి ఆకుకూరలు, పాలు, పండ్లు, పాల పదార్థములు ఎక్కువగా తీసుకోవడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబి ఈవెంట్ కమ్యూనిటీ బేసడ్ ఈవెంట్స్ వేడుకలు అనగా గర్భవతి ఆహ్వానం అన్నప్రాసన కార్యక్రమం ప్రీ స్కూల్ సంసిద్ధత కార్యక్రమం సామాజిక ఆరోగ్య కార్యక్రమం సుపోషణ దివాస్ మొదలైన కార్యక్రమాలు జరిగించడమైనది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె.అంజమ్మ, అంగన్వాడి కార్యకర్తలు ఎం. పద్మావతి, వై కోటేశ్వరమ్మ, జె ప్రవీణ, ఏ సావిత్రి పాల్గొన్నారు.

## జీవీఎస్ఎం డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 5)
మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గురువారం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడానికి గల కారణాలను తెలిపి సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి వివరించారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని అధ్యాపకులు విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థులందరూ తమ అధ్యాపకులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అధ్యాపకులందరూ కళాశాల ప్రిన్సిపాల్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థినీ, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 5)
మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతి రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతోత్సవాలు ప్రిన్సిపాల్ గారపాటి గోపీచంద్ ప్రకాష్ అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ శివ శంకర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు ఉపాధ్యాయ దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ సమాజ నిర్మాత ఉపాధ్యాయుడు అని, ఒక కలము, ఒక ఉపాధ్యాయుడు, ఒక విద్యార్థి కి మాత్రమే సమాజాన్ని మార్చే శక్తి ఉందని, విద్యార్థులు భవిష్యత్తును ప్రణాళిక బద్ధంగా నిర్మించుకుని ముందుకు సాగాలని కోరారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితము అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. అధ్యాపకులు రఫీ, గంగాభవాని, హనుమంతరావు, సుబ్బాచారి, మాధవరెడ్డి, సుభాషిని, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, వల్లూరయ్య లు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జీవితాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు అధ్యాపకులను సన్మానించారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రాంతాల అభివృద్ధి

## రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 5)
నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్‌లో కోటి రూపాయల నిధులతో సిసి రోడ్లు, సీసీ డ్రైన్ల పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బత్తల మంజుల శంకుస్థాపన చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎక్కువ నిధులు కేటాయించవలసిన డివిజన్లలో ఈ కొత్తూరు ప్రాంతం ఒకటి. పనులు వేగవంతంగా పూర్తి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి, ప్రజలకు అందిస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శివారు ప్రాంతాలలో మౌళిక వసతుల కల్పనకు శక్తి వంచనలేకుండా కృషి చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఆ తరువాత కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా రాజకీయ విభేదాలు పక్కనపెట్టి ప్రాంతాల అభివృద్ధికి అందరం ప్రశాంత వాతావరణంలో పనిచేసుకుందామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. నా లక్ష్యం ఒక్కటే. కూటమి ప్రభుత్వంలో అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో ఆర్థికంగా దివాళా తీసిన ఆంధ్ర రాష్ట్రాన్ని నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గాడిన పెడుతున్నారన్నారు. పారిశుధ్య కార్యక్రమాలలో ముఖ్యంగా ప్రజా భాగస్వామ్యం ప్రజల సహకారం అవసరమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మన్నేపల్లి రఘు, టీడీపీ నాయకులు బత్తల కృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ కూకటి హరిబాబు యాదవ్, యానాదయ్య, ఓబుల్ రాజు, ఖాదర్ బాషా, ప్రసాద్ నాయుడు, రాజయ్య నాయుడు, సుధాకర్ నాయుడు, రవి శేఖర్, పద్మయ్య, వెంకటేశ్వర్లు నాయుడు, సాయి, నరసింహ రెడ్డి, ఖాదర్ బాషా, గౌస్, సత్తజ్, దేవసేనమ్మ, వరలక్ష్మి, సుబ్బరాజు, రమణ రాజు, విజయ్, మల్లి, సుధ, శీనయ్య, నాగమణి, సాంబయ్య, హరి బాబు, సుబ్బా రావు, దొరసానమ్మ, అరీఫా, మస్తానమ్మ, అనిల్, రాము, కోటి, షఫి, రియాజ్, వెంకురెడ్డి, మణి, కోటి, రమణయ్య, షాకీర్, సలీం, సుభాన్, తదితరులు పాల్గొన్నారు.

# మనసు వెన్న... దాతృత్వంలో మిన్న పాఠశాలకు స్ఫూర్తి ప్రదాత

## విద్యార్థుల సృజనాత్మకతకు తోడ్పాటు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 5)
విద్యార్థుల ఆకలి తీరుస్తూ వారికి విద్యాబుద్ధులు నేర్పుతూ చైతన్య ఆర్థిక సాయం అందిస్తూ ముందుకు సాగుతున్నారు. కాలంగి వెంకటేశ్వరరావు మార్కాపురం మున్సిపల్ హై స్కూల్ పులసుబ్బయ్య కాలనీలోని మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తూ ఆయన పయనంలో ఎందరికో స్ఫూర్తిదాయకం నిలిచారు. తొలినాలలో నిర్మించిన పాఠశాల కావడంతో భవనాలని శిథిలం అవడం ఆయనను ఆందోళన గురిచేసింది. దీంతో పాఠశాలను గ్రూప్ రేఖ తీర్చిదిద్దుటకు కొత్త పాఠశాలకు రెండు ఎకరాల విలువైన స్థలమును దాతల సహాయంతో సేకరించి పాఠశాల నిర్మించినందుకు కృషి చేశారు. గత ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రులను, జిల్లా కలెక్టర్లను కలిసి నిడుదులు విడుదల చేయించి అదనపు తరగతి గదులను దగ్గరుండి పూర్తి చేయించారు. దాతల సహాయంతో పాఠశాలకు ఎంతగానో కృషి చేసేవారు. పదవ తరగతి విద్యార్థులకు ఈవినింగ్ స్టడీ అవర్స్ లో స్నాక్స్ మరియు దాతలు సహకారంతో స్టడీ మెటీరియల్స్ అందించి మంచి ఫలితాలు రావడానికి ఎంతగానో కృషి చేశారు. ఉదయం సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు చైతన్ నిర్వహించి విద్యార్థులను తీర్చ దిద్దటంలో శ్రద్ధ తీసుకున్నారు. అందులో భాగంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు మార్కాపురం పట్టణము మరియు రూరల్ తరపున కాలంగి వెంకటేశ్వరరావు ఎన్నికై జిల్లా కలెక్టర్, డిఈఓ సుభద్ర చేతుల మీదుగా ప్రధానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా వారి సతీమణి కాలంగి స్వప్న బద్వేడు చెర్లోపల్లి హైస్కూల్లో తెలుగు పండితుగా విద్యను బోధిస్తూ విద్యార్థులకు అవసరమైన పేద పిల్లలకు బట్టలు పుస్తకాలు సహాయం చేయడంలో ఎంతగానో కృషి చేసి దాతృత్యం చాటుకున్నది. భర్తకు ఉత్తమ ఉపాధ్యాయుటం ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

### కమిషనర్ కె వెంకటేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)
నగర కమీషనర్ కె వెంకటేశ్వరరావు వర్షాకాలం దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శానిటేషన్ అధికారులకు, వార్డు శానిటేషన్ , ఎన్విరాన్మెంట్ సెక్రటరీలకు తగిన సూచనలు చేశారు. పారిశుద్ధ్య కార్మికులు కొంత మంది విజయవాడలో వరదల కారణంగా డ్యూటీ వేసియున్నందున అందుబాటులో లేకపోవడంతో పారిశుద్ధ్య పనులకు ఎలాంటి ఆటంకము లేకుండా ఉన్న కార్మికులతో పనిచేయించుకోవలసినదిగా సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు తక్కువగా ఉండుట వలన ఇంటింటికి వెళ్లి గార్బేజ్ వెహికల్స్ ద్వారా సేకరించే చెత్తను ఒక కార్మికుని సహాయంతో సేకరించవలసినదిగా తెలిపారు. నగరములో ఎక్కడాకూడా చెత్తకుప్పలు ఉండకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా తెలియజేసియున్నారు. ప్రకాశం జిల్లాకు వర్ష సూచన ఉన్నందున రోడ్లపై ఎటువంటి నీరు నిలువకుండా మురుగు కాలువల్లోకి వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేసినారు. నీరు నిల్వ ఉన్న దగ్గర ఆయిల్ బాల్స్ వేయడం, యాంటీ లార్వాల్ ఆపరేషన్స్ లాంటి చర్యలు చేయవలసినదిగా సూచించియున్నారు. నిల్వ ఉన్న నీరు శుభ్రపరచిన తదుపరి బ్లీచింగ్ చల్లించడం ద్వారా ప్రజలకు అంటువ్యాధులు ప్రభలకుండా నివారించగలమని తెలిపారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు ,వార్డు శానిటేషన్ , ఎన్విరాన్మెంట్ సెక్రటరీల ద్వారా వారి సచివాలయాల పరిధిలలో పారిశుద్ధ్య కార్మికులతో చేయించే పనులు సక్రమముగా చేయుచున్నారో లేదో పర్యవేక్షించ వలసినదిగా ఆదేశించారు. నగర ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకొనవలెనని, ఇంటిలో ఉన్న చెత్తను తడి, చెత్త పొడి చెత్తగా విభజించి ప్రతిరోజు వచ్చు గార్బేజ్ వెహికల్స్లో వేయాలని, రోడ్లపై ఎలాంటి చెత్త వేయకూడదని, అట్లు చేసిన యెడల అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నదని తెలియజేసియున్నారు. ఈ కార్యక్రమంలో నగర కమీషనర్‌తో పాటు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సిహెచ్ మనోహర్‌రెడ్డి, శానిటరీ సూపర్వైజర్లు ఎన్ పిచ్చయ్య, బాల్జి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ విరాళాల సేకరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)
విజయవాడలో వరద బాధితులకు విరాళాలను ఒంగోలు నగరపాలక సంస్థలోని నాలుగు డివిజన్ పాయింట్ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో విరాళాల వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి తేళ్ల విజయమ్మ యూనియన్ రాష్ట్ర నాయకురాలు యు కుమారి, యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, యూనియన్ గౌరవ అధ్యక్షులు టి మహేష్, రంపతొట్టి శ్రీనివాసరావు, కే రవికుమార్, సిహెచ్ అక్కేశ్వరరావు, ఎద్దు రవికుమార్, ఎం శ్రీలక్ష్మి, ఏ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తును తీర్చిద్దడంలో ఉపాధ్యాయులే కీలకం

**ప్రతి ప్రభుత్వ పాఠశాల కూడా కార్పొరేటుకు దీటుగా తయారుకావాలి**

**గిరిజన పిల్లలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి**

**చదువుతో పాటు సమాజం పై అవగాహన పెరిగేలా చైతన్యవంతుల్ని చేయాలి**

**గురుపూజోత్సవం కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**









(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 5)
ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవం శుభాకాంక్షలు అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఇక్కడకు రాగానే నా చిన్నతనం గడిచిన రోజులు, గురువులతో అనుభవాలు గుర్తుకొచ్చాయన్నారు. ఒకప్పుడు బతకలేక బడిపంతులు అనే వారు. ఇప్పుడు రోజులు మారాయి. ప్రస్తుతం ఉపాధ్యాయులు సమాజాన్ని తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు మొదటి నుంచి విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వాల పాలనలోనే మెగా డీఎస్సీలతో వేలాది టీచర్ పోస్టుల భర్తీ జరిగిందన్నారు. డీఎస్సీ అంటే చంద్రబాబు నాయుడు...చంద్రబాబు నాయుడు అంటేనే డీఎస్సీ అన్నారు. వైసీపీ పాలనలో ఉపాధ్యాయులపై వివిధ రకాల యాప్‌ల భారం మోపారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్రమేణా ఒక్కొక్క భారం తగ్గిస్తున్నామన్నారు. స్కూల్ టాయిలెట్ల ఫొటోలను యాప్‌లో అప్ లోడ్ చేసే బాధ్యతను ఉఫాధ్యాయులకు ఇప్పటికే తప్పించారన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆర్థిక పరిస్థితులు దారుణంగా ఉన్నా ఉద్యోగ, ఉపాధ్యాయులకు 43 శాతం ఫిట్మెంట్ అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడిది అన్నారు. ఈ స్థాయిలో ఫిట్మెంట్ అమలు చేయడం ఒక చరిత్ర అన్నారు. 27 శాతం ఐఆర్ ఇస్తామని ప్రకటించి, 21 శాతం మాత్రమే అమలు చేసిన రివర్స్ చరిత్ర జగన్మోహన్ రెడ్డిది అన్నారు. ఎంతో కాలంగా అమలవుతున్న 20 శాతం హెచ్‌ఆర్‌ఏను కూడా 16 శాతానికి తగ్గించి ఉద్యోగులకు జగన్మోహన్ రెడ్డి అన్యాయం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 32 వేల కోట్లు వెచ్చిస్తోందన్నారు. అన్ని వనరులను సద్వినియోగం చేసుకుని కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా విద్యాబోధన జరగాలన్నారు. పేద పిల్లలను సొంత బిడ్డలుగా భావించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ఇటీవల కాలంలో ఏ ఊరికి వెళ్లినా స్కూల్ డ్రాపవుట్లలో గిరిజన చిన్నారులు ఎక్కువగా ఉండటం బాధాకరమన్నారు. అనేక కాలనీల్లో చాలా మంది గిరిజనులకు ఆధార్, రేషన్ కార్డులు లేకపోవడం బాధాకరమన్నారు. కనీస అవసరమైన ఆధార్ లేకపోవడంతో ప్రభుత్వ పథకాలను పొందలేకపోవడంతో పాటు అనేక విధాలుగా వారు నష్టపోతున్నారన్నారు. ప్రతి విషయంలోనూ మోసపోతున్న అమాయకులు కూడా గిరిజనులేనన్నారు. ప్రతి గిరిజన చిన్నారిని స్కూలులో ఉంచే బాధ్యతను ఉపాధ్యాయులు కూడా తీసుకోవాలన్నారు. గిరిజనులకు విద్యాబోధన చేయడంతో పాటు వారికి సమాజంపై అవగాహన పెంచి ప్రశ్నించే తత్వాన్ని అలవరచాలన్నారు.

## మండల ఉత్తమ ఉపాధ్యాయ, ఉపాధ్యాయులకు ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 5)
మండల పరిధిలోని ఉలవపాడు ఎంఈఓ కార్యాలయం వద్ద మండల ఉత్తమ సీనియర్ ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉలవపాడు స్టేట్ బ్యాంక్ మేనేజర్ పాల్గొన్నారు. అనంతరం మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులు మనిషా బాబు, సుబ్బారాయుడు, సీనయ్య, రవీంద్రమ్మ, కృష్ణవేణిలను ఎంఈఓ లు శివ నాగేశ్వరరావు, రమణయ్య ఉపాధ్యాయ యూనియన్ నాయకులు మండలంలోని ఉపాధ్యాయ, ఉపాధ్యాయురాలు వీరిని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంఈఓ శివ నాగేశ్వరరావు, రమణయ్యని పూలమాలలతో శాలవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కీర్తి ప్రతిష్ట గురించి ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ యూనియన్ నాయకులు, స్టేట్ బ్యాంక్ మేనేజర్ పాల్గొన్నారు.

## బీజేపీ నేత బీఎల్ సంతోష్‌ని కలిసిన ఎంపీ వేమిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 5)
నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి భారతీయ జనతాపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఢిల్లీలోని సంతోష్ నివాసానికి వెళ్లిన ఎంపీ ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సత్కరించి శ్రీవారి ప్రసాదాన్ని అందించారు. అనంతరం ఇరువురు వివిధ అంశాలపై చర్చించారు. కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలన, ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పాలన పై వారు మాట్లాడారు. ఎంపీగా వేమిరెడ్డి అందిస్తున్న సేవలపై బీఎల్ సంతోష్ హర్షం వ్యక్తం చేశారు.

## గురుకుల ఉపాధ్యాయులకు నాలుగు నెలలుగా జీతాలు లేవు




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, సెప్టెంబర్ 5)
తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట నియోజకవర్గంలోని బాలికల గురుకులంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు గత నాలుగు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రతి నెలా జీతాలు చెల్లిస్తున్నామని గొప్పలు చెబుతున్నప్పటికీ, గురుకుల ఉపాధ్యాయులు మాత్రం జీతం రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల కారణంగా, ఉపాధ్యాయులు ఈఎంఐలు, ఇంటి బాడుగలు, ఇతర కుటుంబ ఖర్చులను తీర్చడానికి అప్పులు చేయాల్సి వస్తోంది. ఉపాధ్యాయ దినోత్సవం రోజున కూడా జీతం కోసం ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులు, ప్రభుత్వం తమకు న్యాయం చేసి, మాటలకు పరిమితం కాకుండా వెంటనే జీతాలు చెల్లించాలని కోరుతున్నారు.

## బొజ్జల బృందమ్మచే ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, సెప్టెంబర్ 1)
శ్రీకాళహస్తి పట్టణం గాంధీ వీధిలో వెలసి ఉన్న "శ్రీ జ్ఞాన సిద్ధి వినాయక స్వామి" వారి ఆలయం చాలా ప్రసిద్ధి చెందిన దేవాలయం. నిత్యకైంకర్యాలతో ఆలయ పూజారి వారితో విశేష పూజలు అందుకుంటున్నట్టువంటి నేపథ్యంలో...,శ్రీ స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరం భాద్ర పద మాసం శుక్లపక్షం సందర్భంగా స్థానిక శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్ ఆధ్వర్యంలో బొజ్జల బృందమ్మచే (సెప్టెంబర్ 7వ తేదీ నుండి సెప్టెంబర్ 13వ తేదీ వరకు) 7రోజులపాటు రంగ,రంగ,వైభవంగా జరుగు స్వామివారి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. పై కార్యక్రమంలో శ్రీకాళహస్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ సభ్యులు బాలు ఢిల్లీ బాబు, శ్రీ జ్ఞాన సిద్ధి వినాయక స్వామి కమిటీ సభ్యులు మైనంపాటి సుధాకర్, కోరా రాకేష్, వివేక్ గౌడ్, నవీన్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పెట్టుబడులకు నమ్మకమైన సంస్థ ఎల్ఐసీ

**కనిగిరి ఎల్ఐసి శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ పిసిహెచ్‌వి సుబ్బయ్య**




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 5)
పెట్టుబడులకు నమ్మకమైన సంస్థ ఎల్ఐసి కనిగిరి ప్రజల పెట్టుబడులకు నమ్మకమైన సంస్థ ఎల్ఐసి అని, కనిగిరి ఎల్ఐసి శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ పిసిహెచ్ వి.సుబ్బయ్య అన్నారు. గురువారం ఏజెంట్ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు 2023- 24 ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసి ప్రపంచంలోనే అగ్రగామి సంస్థగా ఉందని ఆయన తెలిపారు. ఎల్ఐసీని అగ్ర గామి సంస్థగా నిలబెట్టడంలో ఏజెంట్ యొక్క సేవలు అమూల్యమైన అన్నారు. ప్రజల వద్దకు వెళ్లి పాలసీలు తీసుకురావడంలో ఏజెంట్లు చేసే సేవలు వెలకట్టలేని తెలిపారు. ప్రజల సొమ్ముకు భద్రత, బీమా కల్పిస్తుందని అన్నారు. ప్రజలు ఎల్ఐసిలో విరివిగా పెట్టుబడులు పెట్టాలని ఆయన తెలిపారు. మొదట ఏజెంట్లకు క్విజ్ పోటీలు నిర్వహించి ,విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ విధంగా ఏజెంట్ దినోత్సవం ఉత్సాహంగా ఉల్లాసంగా జరిగింది. ఈ సందర్భంగా 50 సంవత్సరాలుగా ఎల్ఐసి ఏజెంట్‌గా కొనసాగుతున్న ఎం.ఎస్ హరి నారాయణను, సీనియర్ ఏజెంట్ ఏల్చూరి బ్రహ్మయును, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఏఓబి నాగరాజు, మరో ఏ ఏ ఓ, పి శ్రీనివాసులు, ఎల్ఐసి ఏజెంట్లు యూనియన్ ఏఓఐ (సిఐటియు అనుబంధం) జోనల్ నాయకులు సీఎం కొండయ్య, సిడబ్ల్యుసి మెంబర్ పి.మహేష్, డివిజన్ నాయకులు కె అనూక్ ,క్రైపు వెంకటేష్ రెడ్డి ,వికే రావు, సుబ్బరాయుడు చెన్నారావు, కొమ్మిరెడ్డి సునీల్, డెవలప్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్ పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 5)
మార్కాపురం డివిజన్‌లో ఆలయ అధికారుల పై వైకాపా నేతలు తమ అరాచకాన్ని ప్రదర్శించారు. అన్యాక్రాంతం కాకుండా దేవాలయ భూములను పరిరక్షించేందుకు వెళ్లిన వారితో వాగ్వివాదానికి దిగారు. మార్కాపురం పట్టణంలో దేవదాయశాఖ ఇన్స్‌పెక్టర్ నాగమల్లేశ్వరరావు మార్కాపురం లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు సిబ్బంది గురువారం నరసింహపురం గ్రామం వెళ్లారు. అక్కడ లక్ష్మీ దేవస్థానానికి సంబంధించి సర్వే నెంబర్లు 1145-3,1145- 1డి, 1148, 1110-1, 1144-1 25 ఎకరాల భూమి ఉందని, ఆ భూమి అన్యాక్రాంతం కాకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ వైకాపా నేతలు వాగ్వివాదానికి దిగుతున్నారని గురువారం ఉదయం మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లో మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ, బొగ్గరపు శేషయ్య పై దేవాదాయ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. మండలంలోని నరసింహాపురం ప్రాంతంలో ఆక్రమణలో ఉన్న దేవాలయ భూముల పై అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టారు. విషయం తెలుసుకున్న బాల మురళీకృష్ణ, బొగ్గరపు శేషయ్య, జోగిపర్తి హరితో పాటు పలువురు అడ్డుకొని బోర్డులు ధ్వంసం చేశారు. దీంతో వారి పై అధికారులు ఫిర్యాదు చేశారు. అనంతరం దేవాదయ శాఖ అధికారులు ఆ భూమి వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ హెచ్చరిక బోర్డులు పీకేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరికలు బోర్డులో తెలిపారు.




## వరద బాధితులకు అండగా నిలుద్దాం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 5)
విజయవాడ వరద బాధితులకు సహాయం అందించేందుకు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలో గురువారం విరాళాల సేకరణ చేపట్టారు. వరదల కారణంగా నష్టపోయిన వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసికేశవరావు అన్నారు. విపత్తుకర పరిస్థితుల పరిస్థితుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆపదలో ఉన్న వారికి సాయం అందించి తోడ్పాటున అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేంద్ర, ఎస్కే బషీరా, లక్ష్మీ ప్రసన్న, శాంత కుమారి, వెంకటమ్మ, యు.పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పుల్లలచెరువు ఎస్ఐగా బత్తుల బాబురావు




(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, సెప్టెంబర్ 5)
బత్తుల బాబురావు పుల్లలచెరువు ఎస్ఐగా నియమితులయ్యారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఎస్ఐగా గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు స్టేషన్ సిబ్బంది, పలువురు టిడిపి నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో భారతరత్న సేవా మూర్తికి ఘన నివాళులు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 5)

కనిగిరి మున్సిపాలిటీలోని కనకపట్నం నందు సెయింట్ జోసఫ్ స్కూలుకు ఎదురుగా ఫాతిమా మాత బాలుర వసతి గృహం నందు మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ సెయింట్ జోసఫ్ స్కూల్ అధ్యాపక బృందం, మదర్ సేవా సమితి సభ్యులు మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పిచ్చి మౌనం పాటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కనిగిరి మున్సిపల్ చైర్మన్ చైర్మన్ అబ్దుల్ గఫార్ షేక్, ఫాదర్ ఎం.హృదయ రాజ్ మాట్లాడుతూ మదర్‌థెరిస్సా మానవత్వానికి నిలువెత్తు రూపమని దేనినేనా ప్రేమతో చేసి చూడండి అది మీ జీవితాన్నే సంతోష పరుస్తుందని అనే నమ్మకంతో ముందుకు సాగిన వ్యక్తిని మంచిని చేయుట మీ ఇంట్లోనూ, పాఠశాలలోనూ, పనిలో నో, చేయడం ప్రారంభించడం వల్ల సేవా భవానికి మరింత దారి తీస్తుందని నమ్మిన వ్యక్తి అన్నారు. వ్యాధిగ్రస్తుల పట్ల వారికున్నటువంటి ప్రేమ, వారిపై చూపే సేవా, అనాధ పిల్లల పట్ల వారికి ఉన్నటువంటి గౌరవం, తెరిసా గారి సేవలు యావత్ ప్రపంచం గుర్తించిందని వారికి మన దేశం నోబెల్ శాంతి బహుమతి గ్రహీత గా భారతరత్నగా గౌరవించడం జరిగిందని ఆమెను కొనియాడారు. అనంతరం ఫాతిమా మాత బాలుర వసతిగృహం ప్రాంగణంలో మదర్ సేవ సమితి సభ్యులైన గూడూరి అబ్రహం లింకన్, ఆర్.ఎం.పి డాక్టర్ డి చెంచులు ఆర్థిక సహాయంతో మొక్కలు నాటడం, వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే కనిగిరిలో మదర్ సేవ సమితి వారు వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటడం , దుప్పట్లు పంపిణీ చేయడం చాలా ఆనందకరమైన విషయమని, ఇటువంటి మరెన్నో సేవా కార్యక్రమాలు మదర్ సేవా సమితి తరఫున చేపడుతున్నందుకు మదర్ సేవ సమితి సభ్యులందరికీ అభినందిస్తూ మరెన్నో సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో చేపట్టాలని వారు సేవా సమితి సభ్యులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు ఎస్.ఎన్ రసూల్ పసుపులేటి, అరుణోధర్, కనిగిరి మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు గూడూరి అబ్రహం లింకన్, ఆర్యవైశ్య నాయకులు వాగి చర్ల వెంకటేశ్వర్లు , నాదెళ్ల నరసింహారావు, కనిగిరి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘ నాయకులు ఈర్ల విజయరామరాజు, ఆర్ఎంపీ డాక్టర్ పచ్చవ వెంకట చంద్రశేఖర్, చెరుకూరి చిన్న , కాశయ్య, మాజీ ఏ.ఎం.సి.డైరెక్టర్ బొట్టు శీను, మదర్ సేవా సమితి కోశాధికారి కోమటికుంట్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఆకలితో ఉన్న వారిని ఆదుకున్న వ్యక్తి డొక్కా సీతమ్మ

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాచిన చెంచు గరటయ్య





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

కుల, మతాలకు అతీతంగా ఆకలితో ఉన్న వారిని ఆదుకున్న వ్యక్తి డొక్కా సీతమ్మ అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాచిన చెంచు గరటయ్య అన్నారు. ఒంగోలు నగరంలోని కొత్తపేట నందు జనసేన ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ ఉచిత అన్నదాన కార్యక్రమం 50వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, భారతీయ జనతా పార్టీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం పేదలకు అతిథులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గరటయ్య మాట్లాడుతూ నేటితరం డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని సూచించారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరును పెట్టటం అభినందనీయమని కొనియాడారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఒంగోలు నగరంలో జడ బాల నాగేంద్ర యాదవ్ చేపట్టిన ప్రభుత్వ అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగాలని ఆకాంక్షించారు, ఈ సందర్భంగా నిర్వాహకులు జడ బాల నాగేంద్ర యాదవ్ అతిథులను ఘనంగా సత్కరించారు.

# జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 5)

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. కళాశాల వివిధ విభాగాల్లో టీచర్స్ డే వేడుకలు స్టూడెంట్స్ సంతోషం తో నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ సంద్భంగా వారిని స్మరించుకుంటూ టీచర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్టూడెంట్స్ టీచర్స్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల టెక్నికల్ అడ్వైజర్, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, కార్యదర్శి ఆదిమూలపు విశాల్ ఉపాధ్యాయులకు శుభాకాక్షలు తెలిపారు. ఈ సంద్భంగా వారు తమ సందేశంలో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచి, క్రమశిక్షణను అలవర్చి, జీవితాన్ని నడిపించేవాడు గురువు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బందితో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అందరి సహకారం అవసరం



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 5)

అన్ని మతాల వారు సహాయ సహకారాలు అందించుకుని శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమానాయక్ కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకచవితి పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ఆన్‌లైన్ సిస్టం ద్వారా విగ్రహాల ఏర్పాటుకు అనుమతివ్వడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఉండేలా విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. వినాయక నిమజ్జనం ను దృష్టిలో ఉంచుకుని విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ప్రాంతాన్ని స్థానిక ఎస్ఐ తో పాటు ఈఓ బ్రహ్మానందరెడ్డితో కలిసి పరిశీలించారు.





# దేవాలయ నిర్మాణానికి బీజేపీ నాయకుల ఆర్థిక సాయం




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 5)

గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో దిగువ మెట్ట చెంచు కాలనీలో ఎస్ ఎస్ ఎఫ్ ద్వారా సుంకులమ్మ దేవాలయం నిర్మాణంలో బాగంగా బండలు గాను ఆర్థిక సాయం చేసి బండలు పంపడం జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ నారాయణ,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు, పట్టణ ఉపాధ్యక్షులు ఏం వి రమణ పాల్గొన్నారు.

# వినాయకుడి విగ్రహ ఏర్పాట్లకు అనుమతులు తప్పనిసరి

### ఎస్ఐ నరసింహారావు




(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 5)

ప్రకాశం జిల్లా కంభం ఎస్ఐ బి.నరసింహారావు రాబోవు వినాయక చవితి పండుగ సందర్భంగా ఎవరైన వినాయకుడు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలంటే పోలీసు వారి నుంచి ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్ఐ నరసింహారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మంటపం ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చిందని, ఇంతకు ముందు వినాయక మంటపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర (ఎన్ఓసి) పత్రం తీసుకోవలసి ఉండేదని, దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేది. ప్రజల వెసులుబాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించినదని ఎవరు గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకున్న సింగిల్ విండో క్లియరెన్స్ తీసుకోవాలని అన్నారు. ఇందుకోసం 7995095800 నెంబర్ కు వాట్సప్ లో హెచ్ఐ అని మెసేజ్ పంపితే సింగిల్ విండో క్లియరెన్స్ కోసం విధివిధానాలను వారు మీకు పంపుతారని కంభం ఎస్ఐ నరసింహారావు అన్నారు.

# వరద బాధితులకు సాయం అందించిన దద్దాల చారిటబుల్ ట్రస్ట్

### ముందుకు కదలిన దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 5)

వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు విజయవాడలో ఇటీవల సంభవించిన వరదల కారణంగా నిర్వాసితులైన ప్రజల కోసం దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కనిగిరి వైసీపీ ఇన్చార్జి దర్గాలనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 5000 మంది నిర్వాసితులకు పండ్లు (5 రకాలు ) బ్రెడ్లు, పాలు, వాటర్ బాటిళ్లు, పులిహోర ప్యాకెట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసీపీ ఇన్చార్జి నారాయణ యాదవ్ మాట్లాడుతూ జగనన్న ఆదేశాలతో వరద బాధితుల సహాయార్థం చిన్న సేవా కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలకు నిరంతరం సేవ చేయాలనే వైసీపీలోని ప్రతి నాయకుడికి కార్యకర్తకి ప్రజలకు సేవ చేయాలని చెబుతుంటారన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయంగా వరద బాధితుల కోసం ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా 43వ డివిజన్ కార్పొరేటర్ కోటి రెడ్డి మాట్లాడుతూ దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కనిగిరి వైసీపీ ఇన్చార్జి నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం సహాయం అందించడం అభినందనీయమని అన్నారు. వారి సేవలను ఇలాగే కొనసాగించాలని కోరారు . ప్రజల కోసం సేవ చేయాలని పరితపించే మంచి వ్యక్తి దద్దాల నారాయణ యాదవ్ అని అన్నారు. కార్పొరేటర్ వారి బృందం సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరికీ ఆహారం, పండ్లు,పాలు ,అందించడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి సర్పంచి స్వర్ణ ఏడుకొండలురెడ్డి, వైసీపీ నాయకులు పొంకం (కత్తి) చిన్న యోగి, అల్లాటపల్లి ప్రసాద్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, ముఖుందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# గురు పరంపర చాలా విశిష్టమైనది ఎంపిపి వాకా వెంకటరెడ్డి

### ఎంఈఓ, ఉపాధ్యాయులకు సత్కారం



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, సెప్టెంబర్ 5)

ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మహనీయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గురు పరంపర చాలా విశిష్టమైనదని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి అన్నారు. గురువారం గురుపూజోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రంగయ్య మాట్లాడుతూ గురువులు సమాజానికి ఎంత ఉపయోగపడారన్నారు. భారతదేశం గురువులకు ఆలవాలమై న దేశమని గుర్తు చేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి వరకు ఎదిగారని ఆయన కొనియాడారు. ఈ దేశంలో ఆదిశంకరాచార్యులు రామకృష్ణ పరమహంస స్వామి వివేకానంద లాంటి గురువులను అందించిన ఘనత భారతదేశందేనన్నారు. ఎంఈఓ రంగయ్య ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, బి.మాణిక్య శాస్త్రి రాజులను సందర్భంగా శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలోమద్రిపూడి సర్పంచ్ కదిరి భాస్కర్ మండల పరిషత్ పరిపాలనాధికారి షేక్ కాసిం పీరా సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ సుకుర్, పద్మజ, మాదిరెడ్డి, రవి, ప్రసాద్, సుధాకర్‌రెడ్డి, చిలకా మోహన్, శేఖర్, సునీల్, మాధవ, తదితరులు ఉన్నారు.

# ఏకలవ్య పాఠశాల సమస్యల పరిష్కారానికి తొలి అడుగు



**ఢిల్లీలో కేంద్ర గిరిజనాభివృద్ధి శాఖమంత్రి జుయల్ ఓరమ్‌ను కలిసిన ఎంపీ వేమిరెడ్డి**
**సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎంపీ పర్యటన**
**ఇటీవల కేంద్రమంత్రి సూచనతో**
**ఏకలవ్య పాఠశాలను సందర్శించిన ఎంపీ**
**అనేక సమస్యలపై కేంద్రమంత్రికి సవివర నివేదిక**
**ఆదర్శపాఠశాలగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి**
**తప్పకుండా విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి జుయల్ ఓరమ్ హామీ**
**ఫలించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషి**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 5)**
జిల్లాకు ఎంతో ప్రత్యేకమైన ఏకలవ్య పాఠశాలలో తిష్ట వేసిన అనేక సమస్యలను తక్షణమే పరిష్కరించి గిరిజనాభివృద్ధికి బాటలు వేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి జుయల్ ఓరమ్‌ని కోరారు. ఇటీవల కేంద్రమంత్రి జుయల్ ఓరమ్ సూచన మేరకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు నెల్లూరులోని కొడవలూరు మండలం చంద్రశేఖరపురంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించి అక్కడ ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి కావాల్సిన వసతులను తెలుసుకున్నారు. ఈ సమస్యలను తప్పకుండా కేంద్రమంత్రి జుయల్ ఓరమ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని నాడు ఎంపీ స్పష్టం చేశారు. అనుకున్నదే తడవుగా గురువారం ఢిల్లీ వెళ్లిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి జుయల్ ఓరమ్‌ని ఆయన కార్యాలయంలో కలిసి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఏకలవ్య పాఠశాలలో ఉన్న సమస్యల పై కేంద్రమంత్రికి సవివర నివేదికను అందించారు. పాఠశాలలో తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తోందని, తెలుగు తెలిసిన వ్యక్తులను నియమిస్తే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని కేంద్రమంత్రికి వివరించారు. ఆయా విభాగాలకు పర్మనెంట్ స్టాఫ్‌ను నియమించాలని కోరారు. అలాగే నాన్ టీచింగ్ స్టాఫ్ సరిపడా లేకపోవడంతో ఉన్నవారిపై ఒత్తిడి అధికంగా ఉందని, అకౌంటెంట్ దగ్గరి నుంచి స్వీపర్ల వరకు వెంటనే నియమించాల్సిన అవసరం ఉందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఆగిపోయిన ఇండోర్ స్టేడియాన్ని వెంటనే పూర్తి చేయించి విద్యార్థులను మేలు చేయాలని కోరారు. విద్యార్థులకు డైనింగ్ హాలు లేకపోవడంతో చెట్ల కిందే భోజనాలు చేస్తున్నారని, నిర్మాణం పూర్తయిన డైనింగ్ హాలు వెంటనే ప్రారంభం అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల హాస్టల్ చాలా చోట్ల దెబ్బతిందని, వెంటనే కిటికీలు, ఇతర నిర్మాణాలు పూర్తి చేస్తే మేలు జరుగుతుందని చెప్పారు. అలాగే ఏదైనా ఎమర్జెన్సీ సమయాల్లో విద్యార్థులను తీసుకెళ్లేందుకు ఒక వాహనం కూడా ఏర్పాటు చేయించాలని కోరారు. దాంతోపాటు పాఠశాల ఆవరణ చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ పలుచోట్ల ధ్వంసమైందని, వెంటనే దానికి మరమ్మతులు చేపట్టాలని వివరించారు.

ఎంపీ దృష్టికి తీసుకెళ్లిన సమస్యలపై కేంద్రమంత్రి జుయల్ ఓరమ్ సానుకూలంగా స్పందించారు. అనేక సమస్యలను వెలుగులోకి తెచ్చిన ఎంపీకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీ తెలిపిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. ఏకలవ్య పాఠశాలను ఆదర్శపాఠశాలగా తీర్చిదిద్దేందుకు తప్పకుండా కృషి చేస్తామని, గిరిజనాభివృద్ధికి పాటుపడతామని ఆయన పేర్కొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు అందుకున్న కందుల సుజాత



**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, సెప్టెంబర్ 5)**
మండలంలోని సిద్దవరం గ్రామ పంచాయతీలోని ఏఏ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కందుల సుజాత గురుపూజోత్సవ దినోత్సవం సందర్భంగా ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో డీఈవో సుభద్ర చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు . ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న కందుల సుజాతకు పాఠశాల హెచ్ఎం నాసర్ అహ్మద్, యుటిఎఫ్ జిల్లా నాయకులు అబ్దుల్ హై, సహచర ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## కాలువ పూడిక తీత పనులను పర్యవేక్షించిన కమిషనర్








**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 5)**
పొదిలి నగర పంచాయతీ పరిధిలోని బ్యాంకు కాలనీలో కాలువ పూడిక తీత పనులను గురువారం నగర కమిషనర్ పి శ్రీనివాసులు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బంది పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ మారుతిరావు, టిడిపి నాయకులు మౌలాలి కాలేషా, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు మంచినీటి బాటళ్లను తరలించిన గిద్దలూరు తహసీల్దారు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 5)**
విజయవాడ వరద బాధితులకు గిద్దలూరు తహసీల్దారు అంజనేయ రెడ్డి, సిబ్బంది కలిసి 10,000 లీటర్ల మంచినీటి బాటళ్లను తరలించారు . గురువారం ఉదయం గిద్దలూరు తహశిల్దార్ కార్యాలయం నుండి ప్రత్యేక వాహనంలో సిబ్బందితో విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంచినీటి బాటళ్లను పంపిణీ చేస్తారని తహసీల్దారు ఆంజనేయ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కౌన్సిలర్ గడ్డం భాస్కర్ రెడ్డి, వీఆర్వో సంఘం జిల్లా అధ్యక్షులు వై పి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధికి సహకరించండి ఎంపీ వేమిరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 5)**
నెల్లూరు జిల్లా పరిధిలోని కోవూరు నియోజకవర్గంలో రూ. 49 కోట్ల అంచనాతో బుచ్చి-ఉటుకూరు రహదారి అభివృద్ధికి సహకరించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర రహదారుల అభివృద్ధి విభాగం డైరెక్టర్ జనరల్ సారంగి గారిని కోరారు. గురువారం ఢిల్లీలోని డైరెక్టర్ జనరల్ కార్యాలయంలో సారంగిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లా రహదారుల అభివృద్ధికి సంబంధించి వినతి పత్రాన్ని ఆయనకు అందించారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని బుచ్చి-ఉటుకూరు రహదారిని అభివృద్ధి చేయాల్సిన ప్రాధాన్యాన్ని ఎంపీ గారు ఆయనకు వివరించారు. ఇదే విషయమై కేంద్ర హైవేలు, రోడ్డు రవాణా శాఖమంత్రి నితిన్ గడ్కరీ గారికి కూడా వివరించినట్లు తెలిపారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ ఇంజనీర్ (ఆర్‌అండ్‌బి), జాతీయ రహదారులు, సిఆర్ఎఫ్ ఈ ప్రతిపాదనను 2024-25 సంవత్సరంలో సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ పథకం కింద ఆమోదించినట్లు వివరించారు. ప్రస్తుత 2024-25 సంవత్సరానికి సిఆర్ఐఎఫ్ పథకం కింద పరిపాలనా ఆమోదం పొందారని, వీలైనంత త్వరగా పనిని పూర్తి చేయమని సంబంధిత అధికారులను ఆదేశించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బుచ్చి-ఉటుకూరు రోడ్డు (ఎస్‌హెచ్-347) ఒక ముఖ్యమైన రాష్ట్ర రహదారి అని, ఇది మూడు మండల కేంద్రాలను అంటే బుచ్చిరెడ్డి పాలెం, కొడవలూరు మరియు విడవలూరు, ఎన్‌హెచ్-67, ఎన్‌హెచ్-16లను కలుపుతుందన్నారు. ఈ రహదారి ద్వారా తీరప్రాంత గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పాటు అవుతుందన్నారు. వ్యవసాయ మరియు ఆక్వా ఉత్పత్తులను సమీప మార్కెట్‌లకు రవాణా చేయడానికి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మత్స్యకారులను తరలించడంలో ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. కాబట్టి ఎంతో ప్రాధాన్యం ఉన్న ఈ రహదారి అభివృద్ధికి సహకరించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు.

## ఉత్తమ ఉపాధ్యునిగా సన్మానం పొందిన నజీర్



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 5)**
మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో మాతృమూర్తి థెరిస్సా వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు, ఆల్ఫా స్కూల్ లో బయాలజీ టీచర్, అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కెళ్ళంపల్లి నజీర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కల్లం సుబ్బారెడ్డి, ముప్పల పార్థసారథి, సామంతపూడి నాగేశ్వరరావు, సోమిశెట్టి చిరంజీవి, మహమ్మద్ రఫీ, కిరణ్మయి, బి విజయలక్ష్మి, షేక్ నూర్జహాన్ బేగం, సోమిశెట్టి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)**
ఓటర్ల జాబితా సవరణలో భాగంగా జిల్లాలో హౌస్ టు హౌస్ సర్వే ఈ నెల 20వ తేదీ వరకు జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శ్రీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 20 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమైనదని, ఇప్పటివరకు 40 శాతం వెరిఫికేషన్ పూర్తయిందని చెప్పారు. ఓటర్ల జాబితాలో తమ పేరు లేని అర్హులు ఎవరైనా ఉంటే స్థానిక బి.ఎల్.వో దృష్టికి తీసుకెళ్లి జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని, మార్పులు చేర్పులకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 ను కూడా సంప్రదించవచ్చని చెప్పారు.

# వివిఎస్‌యులో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 5)**
విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్ విజయభాస్కరరావు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి మాట్లాడుతూ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక మెళుకువలను నేర్పాలని, ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా విద్యను బోధించాలని సూచించారు. అదే విధంగా ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా తరగతులను నిర్వహించాలని తెలిపారు. గతంలో విద్యార్థులు గురువులను ఎలా గౌరవించేవారు భవిష్యత్తులో కూడా ఆ విధంగా గౌరవం ఉండేలాగా విద్య బోధనలో మార్పులు జరగాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అధ్యాపకులకు క్రీడలు నిర్వహించి గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులను ఉపకులపతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, కావలి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య టి వీరారెడ్డి గారు, డిప్యూటీ రిజిస్ట్రార్ సాయి ప్రసాద్ రెడ్డి సహాయక రిజిస్ట్రార్ సుజయ్ కుమార్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.